ప్రజాశక్తి

శుక్రవారం 9 ఆగస్టు 2024 8 పేజీలు





ప్రకాశం బాపట్ల

రాజీవ్ కాలనీలో

100 రోజుల్లో మౌలిక సదుపాయాలు

- రూ.2.36 కోట్ల నిధులు మంజూరు
- మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ



మాట్లాడుతున్న మంత్రి నారాయణ

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఒంగోలు నగరంలోని రాజీవ్ గృహకల్ప కాలనీలో 100 రోజుల్లోనే మౌలిక సదుపాయాలను కల్పిస్తామని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి.నారాయణ హామీ ఇచ్చారు. గురువారం ఒంగోలు వచ్చిన ఆయన కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన రావుతో కలిసి రాజీవ్ గృహకల్ప కాలనీని సందర్శించారు. తమకు సిమెంటు రోడ్లు, డ్రైనేజీ సదుపాయం లేక ఇబ్బంది పడుతున్నట్లు స్థానికులు ఈ సందర్భంగా మంత్రి నారాయణకు వివరించారు. దీంతో అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి ఈ కాలనీలో మంత్రి కలియదిరిగారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ సంక్షేమంతో పాటు అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం సమప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. 100 రోజుల్లోనే ఈ కాలనీలో మురుగుకాలువలు, సిమెంటు రోడ్లు నిర్మిస్తామని ప్రకటించారు. వీటి కోసం రూ.2.36 కోట్లు ఖర్చు అవుతుందని అధికారులు ఇప్పటికే అంచనాలు రూపొందించటంతో ఈ మేరకు నిధులు విడుదల చేసి త్వరలోనే టెండర్లు పిలుస్తామని మంత్రి తెలిపారు. గత ప్రభుత్వం ఆర్థిక క్రమశిక్షణ పాటించలేదని ఆయన వ్యాఖ్యానించారు. ఫలితంగా ప్రజలు ఇంటిపన్ను, నీటి పన్నుల రూపంలో చెల్లించిన డబ్బులు రూ.1900 కోట్లు కేవలం మున్సిపల్ శాఖకే రావాల్సి ఉన్నప్పటికి లెక్కాపత్రం లేకుండా వాడేశారన్నారు. గత మార్చి నుంచి సెప్టెంబరు వరకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చే 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.454 కోట్లను ఖర్చు చేస్తే సెప్టెంబరు నుంచి మార్చి వరకు మరో రూ.454 కోట్లు వచ్చేవని, గత ప్రభుత్వం ఆ విధంగా ఖర్చు చేయకపోవడంతో రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు సుమారు వెయ్యి కోట్ల రూపాయలు నష్టపోయిందన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని ముందుగా ఈ కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పించిన తరువాత జర్నలిస్ట్ కాలనీ, ఇందిరమ్మ కాలనీలలో మౌలిక సదుపాయాలు కల్పిస్తామని ▶ 2లో

ఎస్ఎంసి ఎన్నికలు ప్రశాంతం

3లో

'వెలిగొండే' కీలక ఎజెండా.!

- నిధులే 'కూటమి' ప్రభుత్వానికి సవాలు
- సాగునీరు, తాగునీరు.. రెండూ దీంతో ముడి..
- శ్రీశైలం ప్రాజెక్టు నిండినా 'వెలిగొండ'కు నీళ్లు శూన్యం



ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

వెలిగొండ ప్రాజెక్టు ఇప్పుడు 'కూటమి' ప్రభుత్వానికి కీలక ఎజెండాగా మారింది. పునరావాసం కల్పించకుండా.. నిర్వాసితులను గ్రామాల్లోనే ఉంచి.. పనులూ పూర్తి కాకుండానే ఎన్నికలకు ముందు అప్పటి సిఎం జగన్‌మోహన్‌రెడ్డి దీన్ని ప్రారంభించారు. నిర్వాసితులను కనీసం దగ్గరకు కూడా రానివ్వలేదు. దానిపై తీవ్రస్థాయిలో విమర్శలు రేగాయి. ఆ ప్రాజెక్టు హడావుడిగా ప్రారంభించినా రైతులకు ఫలితం దక్కలేదు. ఎన్నికల్లో వైసిపికి రాజకీయంగానూ మైలేజీ కూడా రాలేదు. అయితే దీనిపై తెలుగుదేశం అధినేత చంద్రబాబు ఇచ్చిన హామీలు అమలు చేయాల్సి ఉంది. మళ్లీ దీన్ని ప్రారంభోత్సవం పెట్టే దిశగా తెలుగుదేశం ఆలోచన చేస్తోంది. అందుకు సమయం ఉంది. ఎందుకంటే 11 గ్రామాల నుంచి నిర్వాసితులకు ప్యాకేజీలు ఇచ్చి అక్కడ నుంచి ఖాళీ చేయించాలి. నిర్వాసితులకు కాలనీలు ఏర్పాటు చేయాలి. సొరంగాలో లైనింగ్ పనులు పూర్తి కాలేదు. కిలోమీటరున్నర లైనింగ్ వేయాలి. లేకుంటే సొరంగం దెబ్బతింటుంది. ఫీడర్ కాలువ పనులూ పూర్తికాలేదు. ఇలా అసంపూర్తిగా ఉన్నవన్నీ పూర్తిచేయాలి. అందుకు నిధులు భారీగా అవసరం ఉంది. నిర్వాసితులకు ప్యాకేజీల కోసం గానీ, ఇతర పనుల కోసం గానీ కనీసం రూ.2 వేల కోట్లు కేటాయించాల్సి ఉంది. ఓటాన్ బడ్జెట్‌లో రూ.1550 కోట్లు చూపారు. ఇదే మొత్తం రాష్ట్ర ప్రభుత్వం కేటాయిస్తుందా? లేదా? అన్నదీ చూడాలి. అవసరాల్లో రూ.1200 కోట్ల వరకూ నిర్వాసితులకు ప్యాకేజీలు ఇవ్వాలి. మిగతావి కాలనీలు, సొరంగాల పనులకు చెల్లింపులు ఉన్నాయి. ఇదొక పెద్ద ఎజెండా. నిధుల్లేకనే గత ప్రభుత్వం ఈ పనులు పూర్తి చేయకుండానే ప్రారంభోత్సవం చేసుకోవడం విడ్డూరంగానే కనిపిస్తోంది. ఈ ప్రాజెక్టు రానున్న కాలంలో పూర్తిచేసి నీళ్లివాల్సిన కర్తవ్యం ప్రభుత్వం ముందుంది. వాస్తవానికి అన్ని ఈ పాటికే పూర్తి చేసినట్లయితే ప్రస్తుతం శ్రీశైలం ప్రాజెక్టు నిండింది. దీని మిగులు జలాలు ఇప్పుడు వెలిగొండకు చేరేవి. 43 టిఎంసీల నీరు రిజర్వాయర్‌కు చేరేది. ఇప్పుడు ఆ అవకాశం కూడా లేకుండా పోయింది. పేరుకే ప్రారంభం. చాలా ఏళ్ల తర్వాత శ్రీశైలం నిండింది. ఒకసారి వెలిగొండకు నీళ్లు చేరినా భూగర్భజలాలు బాగా పెరిగేవి. బోర్లలో నీరు పెరిగేది. ఎన్నో రకాలుగా పశ్చిమానికి మేలు జరిగేది. సాగు, తాగునీటి అవసరాలు దీనితోనే ముడిపడి ఉన్నాయి. పశ్చిమ ప్రాంతంలోని తాగునీటి పథకాలన్నీ వెలిగొండ జలాలపైనే ఆధారపడి ఉన్నాయి. జలజీవన్ మిషన్ కూడా దీంతోనే ముడిపడింది. మూడు జిల్లాలో దీని ఆయకట్టు ఉంది. 15 లక్షల మంది జనాభాకు తాగునీరు అందించనుంది. ఇంతటి ప్రయోజనం ఉన్న వెలిగొండపై గత ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యంగానే వ్యవహరించింది. ప్రాధాన్యతగా తీసుకోలేదు. కూటమి ప్రభుత్వానికి ఇప్పుడొక అవకాశం వచ్చింది. దీన్ని పూర్తి చేసి ప్రారంభించే అవకాశం వచ్చింది. ఇద్దరు మంత్రులున్నారు. వెలిగొండను కీలక ఎజెండాగా తీసుకొని నిధులు తెస్తేనే దీని ఆశయం నెరవేరుతుంది.

తరచూ నేరాలకు పాల్పడితే..

జిల్లా బహిష్కరణ

- గతంలో నేరాలకు పాల్పడిన వారిపై నిఘా ఉంచాలి..
- ఎస్పీ తుషార్ డూడి



ఎస్పీ తుషార్ డూడి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

తరచూ నేరాలకు పాల్పడే వారిపై పిడి చట్టం ప్రయోగించి.. జిల్లా బహిష్కరణ విధించడానికి కూడా వెనుకాడబోమని ఎస్పీ తుషార్ డూడి హెచ్చరించారు. గురువారం ఎస్పీ స్థానిక పోలీస్ ప్రధాన కార్యాలయం నుండి జిల్లా పోలీస్ అధికారులతో సెల్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. పాత నేరస్తులపై నిరంతర నిఘా ఉంచాలని, వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఎక్కడికి వెళుతున్నారు.. ఎటువంటి వ్యక్తులను కలుస్తున్నారు.. ఏవైనా నేరాలకు పాల్పడడానికి అవకాశం ఉందా..? అనే విషయాలను క్షుణ్ణంగా తెలుసుకోవాలన్నారు. అలా చెయ్యడం వల్ల వారు ఏదైనా నేరానికి పాల్పడే అవకాశం ఉంటే ముందుగానే నిలువరించవచ్చన్నారు. ఇటీవల చోటుచేసుకున్న తీవ్రమైన ఘటనలు కొన్నింటిని క్షుణ్ణంగా గమనిస్తే వాటిలోని నిందితులు గతంలో కూడా వివిధ కేసులలో ముద్దాయిలుగా ఉన్నారన్నారు. నేరం చేసి రిమాండ్‌కు వెళ్లిన ముద్దాయిలు జైలు నుండి బెయిల్‌పై వచ్చిన తర్వాత వారి ప్రవర్తన, కదలికపై నిఘా ఉండాలన్నారు. నేరప్రవత్తిని వీడి సత్ప్రవర్తనతో మెలుగుతూ ఇతరులతో కలిసి మెలిసి జీవించే విధంగా పోలీస్ అధికారులు నేరస్తులకు కౌన్సిలింగ్ నిర్వహించాలన్నారు. పోలీస్ శాఖ ఆదేశాలను పెడచెవిన పెట్టి తరచూ నేరాలకు పాల్పడుతున్న వ్యక్తుల పై పిడి చట్టం ప్రయోగించి జిల్లా బహిష్కరణ చేయడానికి కూడా వెనుకాడబోమన్నారు. తరచూ నేరాలకు పాల్పడుతున్న వారి జాబితాను సిద్ధం చెయ్యాలని అధికారులకు సూచించారు. గస్తీ విధులు నిర్వహించే పోలీస్ సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. జిల్లాలో ఏ పోలీస్ స్టేషన్ పరిధిలోనైనా పాతనేరస్తులు నేరాలకు పాల్పడితే సంబంధిత పోలీస్‌స్టేషన్ ఎస్.హెచ్.ఓపై శాఖపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు.

విద్యతోనే భవిష్యత్తు

ప్రజాశక్తి-టంగుటూరు

విద్యతోనే మంచి భవిష్యత్తు ఉంటుందని ఎంఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ మక్కన థామస్ పేర్కొన్నారు. ఫౌండేషన్ ఆధ్వర్యంలో టంగుటూరు మండలం వెంకటాయ పాలెం ఎస్టీ కాలనీలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఉచిత నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభా కార్యక్రమానికి పాఠశాల ఉపాధ్యాయులు కె.వి. రామారావు అధ్యక్షత వహించగా ఫౌండేషన్ చైర్మన్ థామస్ మాట్లాడారు. ఇప్పటికి 600 మందికి పైగా విద్యార్థులకు నోట్ పుస్తకాలు అందజేశామని అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ఖచ్చితంగా చదివించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో మూవీ అసిస్టెంట్ డైరెక్టర్ సురేష్, స్థానిక గిరిజన యువత ప్రతినిధి రావూరి శ్రీహరి పాల్గొన్నారు.

100 రోజుల్లో మౌలిక సదుపాయాలు

(మొదటిపేజీ తరువాయి)

మంత్రి తెలిపారు. ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో బురద నీళ్లలో తిరిగామని, స్థానికులు సిసి రోడ్లు, మురుగునీటి కాల్వలు ఏర్పాటు చేయాలని అర్జీలు ఇచ్చారన్నారు. మంత్రి ఇచ్చిన హామీ మేరకు రెండు రోజుల్లోనే టెండర్లు పిలిచేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించామన్నారు. ఒంగోలు నగరంలో అభివృద్ధి పనులను వేగవంతం చేస్తామని, మౌలిక సదుపాయాల కోసం విధుల మంజూరుకు అనుమతించిన మంత్రి నారాయణకు ఈ సందర్భంగా ఎమ్మెల్యే దామచర్ల కృతజ్ఞతలు తెలిపారు. మంత్రి వెంట కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, డిఆర్ఒ వి.విశ్వేశ్వరరావు, హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఈమని పేరయ్య, మేయర్ గంగాడ సుజాత, మున్సిపల్ కమిషనర్ జస్వంతరావు, జనసేన పార్టీ ఉమ్మడి ప్రకాశం జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్, టిడిపి నగర అధ్యక్షులు కొఠారి నాగేశ్వరరావు, బండారు మదన్, తెలుగునాడు అంగన్‌వాడీ, డ్వాక్రా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పెద్దిశెట్టి వరలక్ష్మి, కె.కుసుమకుమారి, కార్పొరేటర్ టి.రవితేజ పాల్గొన్నారు.

మహారాజ శ్రీ 7వ అదనపు జిల్లా జడ్జి గారి కోర్టులో
యం.వి.ఓ.పి.నెం.294/2023

గుర్రల.లక్ష్మన్న ... అర్జీదారు

-వర్సెస్-

యం/యస్. వెంకట కనకదుర్గ ట్రావెల్స్ రెప్రజెంటెడ్ బై జి.క్రిష్ణకిషోర్ మరియు వగైరా ... రెస్పాండెంట్లు

1వ రెస్పాండెంటుకు నోటీసు

యం/యస్. వెంకట కనకదుర్గ ట్రావెల్స్ రెప్రజెంటెడ్ బై జి.క్రిష్ణకిషోర్, బస్ నెం.ఎ.పి.27యు.బి.7111, ఇంటి.నెం.20-06-77,చెన్నుపట్టి కాంప్లెక్స్, అంజయ్యరోడ్డు,ఒంగోలు సిటి,ప్రకాశం జిల్లా.

పై నెంబరులో యం.వి.ఓ.పి.లో అర్జీదారు 30-6-2022 తేదిన జరిగిన రోడ్డు ప్రమాదములో తనకు జరిగిన గాయములకు నష్టపరిహారము రూ.3,00,000/-లు ప్రమాదము జరిగిన రోజు నుండి 18% ప్రకారము వడ్డీతో మరియు కోర్టు ఖర్చులు ఇప్పించమని కోరుతూ అర్జీదాఖలు చేసినాడు. ఇందులో 1వ రెస్పాండెంటు అయిన మీరు 13-08-2024 వ తేది పగలు 10.30 గం.లకు పై కోర్టులో మీరుకాని మీ తరుపు న్యాయవాదికాని హజరై మీకు ఏమైన అక్షేపణలు వున్న యెడల తెలుపుకోవలెను. లేనియెడల మీపరోక్షమున పై అర్జీని విచారించి తీర్మానింపబడునని ఇందుమూలముగా తెలియజేడమైనది.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

వాయిదా :13-08-2024

ఎ.మాదన్న,
అర్జీదారు పరం అడ్వకేటు,
కర్నూలు.

మహారాజశ్రీ 7వ అదనపు జిల్లా జడ్జి గారి కోర్టులో
యం.వి.ఓ.పి.నెం.295/2023

జి.లక్ష్మిప్రసూన ... అర్జీదారు

-వర్సెస్-

యం/యస్. వెంకట కనకదుర్గ ట్రావెల్స్ రెప్రజెంటెడ్ బై జి.క్రిష్ణకిషోర్ మరియు వగైరా ... రెస్పాండెంట్లు

1వ రెస్పాండెంటుకు నోటీసు

యం/యస్. వెంకట కనకదుర్గ ట్రావెల్స్ రెప్రజెంటెడ్ బై జి.క్రిష్ణకిషోర్, బస్ నెం.ఎ.పి.27యు.బి.7111, ఇంటి.నెం.20-06-77,చెన్నుపట్టి కాంప్లెక్స్, అంజయ్యరోడ్డు, ఒంగోలు సిటి, ప్రకాశం జిల్లా.

పై నెంబరులో యం.వి.ఓ.పి.లో అర్జీదారు 30-6-2022 తేదిన జరిగిన రోడ్డు ప్రమాదములో తనకు జరిగిన గాయములకునష్టపరిహారము రూ.5,00,000/-లు ప్రమాదము జరిగిన రోజు నుండి 18% ప్రకారము వడ్డీతో మరియు కోర్టు ఖర్చులు ఇప్పించమని కోరుతూ అర్జీదాఖలు చేసినాడు. ఇందులో 1వ రెస్పాండెంటు అయిన మీరు 13-08-2024 వ తేది పగలు 10.30 గం.లకు పై కోర్టులో మీరుకాని మీ తరుపు న్యాయవాదికాని హజరై మీకు ఏమైన అక్షేపణలు వున్న యెడల తెలుపుకోవలెను. లేనియెడల మీపరోక్షమున పై అర్జీని విచారించి తీర్మానింపబడునని ఇందుమూలముగా తెలియజేడమైనది.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

వాయిదా :13-08-2024

ఎ.మాదన్న,
అర్జీదారు పరం అడ్వకేటు,
కర్నూలు.

COURT NOTICE
IN THE COURT OF THE HON BLE III ADDL.CIVIL JUDGE (JUNIOR DIVISION) ::GUNTUR
I.A No: 370/ 2022 and O.S.No:1209/2022

Between:
ChittaSrinivasa Reddy .Petitioner/ Plaintiff
AND
PonuriKrishna Veni ....Respondent/ Defendant

To,
Ponuri Krishna Veni,
W/o.Venkata NarapaReddy,
R/o.6th lane, Sangadigunta,
Guntur (City &Dist),
Presently R/o.Door No.2 94,
Pothavaram(Vil), Nagulappalapadu
(Md),Prakasam Dist.

పై నెంబరు దావా O.S No :1209/2022 లో ప్రతివాది మరియు సదరు దావాలోని I.A No:370/ 2022 in O.S.No.1209/2022 లో ప్రతివాది/ రెస్పాండెంట్ అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా సమన్లు/నోటీసులు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు మీకు Substitute Service ద్వారా పేపరులో ప్రకటన ద్వారా తెలియపరచమని ఆర్డరు వేయగా, సదరు ఆర్డరు ప్రకారము మీరు ది :01-11-2024 నఉ. గం.10-30 ని.లకు పై తెలిపిన కోర్టునకు మీరు స్వయంగా కానీ, మీ అడ్వకేటు ద్వారా గానీ హాజరు అయి మీ ఆక్షేపణలు తెలియపరచుకొనవలయును. లేని యెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించ బడుననితెలియపర్చడమైనది.

// శ్రీ కోర్టు వారి అనుమతితో //

వాయిదా తేది : 01-11-2024

దివ్వి శ్రీనివాసరావు,
యం.అపర్ణ,
పిటీషనర్/ వాది తరపు అడ్వకేట్స్,
గుంటూరు
సెల్: 8977777377

ప్రకటన
మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో,
అద్దంకి
I.A.NO: 105/2023
IN
I.A.NO: 574/2013
IN
A.S. NO: /2013

Between:
కారుసాల ప్రతాప్ .... పిటిషనర్ / అప్పిలెంట్
మరియు
నాదెండ్ల ఆంజనేయులు &4 అదర్స్..... రెస్పాంటెన్స్

To
1) రాయని కృష్ణవర్ధన్ (4 th రెస్పాండెంట్)
2) రాయని రామాంజనేయులు (5 th రెస్పాండెంట్)
రెస్పాండెంట్స్ 4 & 5 పర్మినెంట్ రెసిడెంట్ ఆఫ్ చందలూరు గ్రామం, జె. పంగులూరు మండలం, బాపట్ల జిల్లా.
ప్రస్తుత నివాసం LTD కాలనీ, ఫ్లాట్ నెంబర్ 409, చీరాల (టౌన్ & మండలం) బాపట్ల జిల్లా.

పై నంబర్ పిటిషన్‌లో పై కోర్టు వారు మీకు ఎన్నిసార్లు పిటిషన్ నోటీసులు పంపినసూ తీసుకోకుండా ఇబ్బంది కలుగజేయుచున్నందున ఈ పేపరు ప్రకటన ద్వారా మీకు పిటిషన్ నోటీసులు జారీ అగునట్లుగా ఉత్తర్వులు దయ చేసినారు. మీకు ఏమైనా అభ్యంతరములు ఉన్న యెడల పై కోర్టులో మీరు గాని మీ తరఫు వకీలు గాని 09-09-2024 తేదిన ఉదయం 10:30 నిమిషాలకు హాజరై తెలుపుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమందు తీర్మానించబడునని తెలుసుకొనేది.

వాయిదా తేది : 09-09-2024
అద్దంకి: అడుసుమల్లి నాగార్జునరావు
తేది :08-08-2024 వాది తరపు న్యాయవాది

ప్రకటన
మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో,
అద్దంకి
I.A.NO: 104/2023
IN
I.A.NO: 574/2013
IN
A.S. NO: /2013

Between:
కారుసాల ప్రతాప్ .... పిటిషనర్ /అప్పిలెంట్
మరియు
నాదెండ్ల ఆంజనేయులు &4 అదర్స్..... రెస్పాంటెన్స్

To
1)రాయని కృష్ణవర్ధన్ (4 th రెస్పాండెంట్)
2) రాయని రామాంజనేయులు (5 th రెస్పాండెంట్)
రెస్పాండెంట్స్ 4 & 5 పర్మినెంట్ రెసిడెంట్ ఆఫ్ చందలూరు గ్రామం, జె. పంగులూరు మండలం, బాపట్ల జిల్లా.
ప్రస్తుత నివాసం: LTD కాలనీ, ఫ్లాట్ నెంబర్ 409, చీరాల (టౌన్ & మండలం) బాపట్ల జిల్లా.

పై నంబర్ పిటిషన్‌లో పై కోర్టు వారు మీకు ఎన్నిసార్లు పిటిషన్ నోటీసులు పంపినసూ తీసుకోకుండా ఇబ్బంది కలుగజేయుచున్నందున ఈ పేపరు ప్రకటన ద్వారా మీకు పిటిషన్ నోటీసులు జారీ అగునట్లుగా ఉత్తర్వులు దయ చేసినారు. మీకు ఏమైనా అభ్యంతరములు ఉన్న యెడల పై కోర్టులో మీరు గాని మీ తరఫు వకీలు గాని 09.09.2024 తేది న ఉదయం 10:30 నిమిషాలకు హాజరై తెలుపుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమందు తీర్మానించబడునని తెలుసుకొనేది.

వాయిదా తేది : 09-09-2024
అద్దంకి: అడుసుమల్లి నాగార్జునరావు
తేది :08-08-2024 వాది తరపు న్యాయవాది

NOTICE
IN THE COURT OF THE HONBLE II ADDL.DIST.JUDGE::GUNTUR
M.V.O.P.No:170/ 2022

Between:
Bodupati Sambrajyam & Another ... Petitioners
And
Amarjith Mandal and Others ... Respondents

To,
R-1: Amarjith Mandal,
S/o.Dharani Mandal, R/o.Patamori(Vil),
Mohisthasthali Taluq, Murshidabad Dist,
West Bengal, Presently working as
Pump Operator,G.R.Infra Projects,
Bapatla Camp Office, Guntur Dist.,
(Rider Crime Vehicle Motor Cycle
bearing No.AP 37 DK 7947)
R-2:G.R.Infra Projects,Rep.
by its Deputy Manager, Allapati Santosh,
S/o.Ramachandra Murthy,R/o.
G.R.Infra Projects, Bapatla Camp Office,
Guntur Dist.,(Owner Crime Vehicle Motor
Cycle bearing No.AP 37 DK 7947)

పైనెంబరు O.P పిటీషనర్లు యాక్సిడెంటు బోడుపాటి పోలయ్య మరణించినందున నష్ట పరిహారము కోరుచూ దాఖలు చేయగా సదరు పిటీషన్లో 1 & 2 వ రెస్పాండెంట్స్ అయిన మీరు కోర్టు నోటీసులు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ వార్తపత్రిక ద్వారా మీకు తెలియజేయమని శ్రీకోరు వారు ది:20-08-2024 కి వాయిదా వేసినారు. కావున ఆరోజున ఉ.గం.10-30 ని.లకు పైకోర్టువారి ఎదుట స్వయముగాగాని, ప్లీడరుగారి ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకోనవలెను.లేనిచో శ్రీ కోర్టు వారిచే మీ పరోక్షమున విచారించి తీర్మానించ బడును.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం //

వాయిదా తేది : 20-08-2024

బి.బాలాజీవిశ్వనాథరెడ్డి,
పిటీషనర్లు తరపు అడ్వకేట్,
గుంటూరు,

మహారాజశ్రీ అద్దంకి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S.NO: 199/2021

చేబ్రోలు నాగేశ్వరరావు .... వాది
Vs
నాగుబోయిన సుభారాణి .... ప్రతివాది

To
నాగు బోయిన శుభారాణి W/o నాగభూషణం,
D.NO:8-23 K 8Th word, మేదరమెట్ల గ్రామం,
కొరిశపాడు మండలం, బాపట్ల జిల్లా.

పై నంబరు దావాని వాది షెడ్యూల్ ఆస్తిని రిజిస్టర్ చేయమని కోరుచూ దాఖలా చేసి మీకు ఎన్నిసార్లు సమన్లు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీయుత కోర్టు వారి ఉత్తర్వుల మేరకు మీరు తేది 30-08-2024 న ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5 గంటల లోపు పై కోర్టు వారి ఎదుట హాజరై తమ ఆక్షేపణలు తెలుపుకునేది. లేనియెడల దావాని మీ పరోక్షముగా తీర్మానించెదరు.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో //

ఇట్లు
మోతుకూరి సుభాష్ బాబు
మురకొండ చంద్రశేఖర్
మద్దినేని గృహలక్ష్మి
అడ్వకేట్స్, అద్దంకి

మహారాజశ్రీ అద్దంకి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S.NO: 198/2021

దండా రవీంద్రబాబు .... వాది
Vs
గంజి చినకోటయ్య .... ప్రతివాది

To
గంజి చినకోటయ్య, తండ్రి శేషయ్య, బొబ్బేపల్లి గ్రామం, మార్టూరు మండలం, బాపట్ల జిల్లా.

పై నంబరు దావాని వాది బాకీ వసూలు నిమిత్తం దాఖలా చేసి మీకు ఎన్నిసార్లు సమన్లు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీయుత కోర్టు వారి ఉత్తర్వుల మేరకు మీరు తేది 18-09-2024న ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5 గంటల లోపు పై కోర్టు వారి ఎదుట హాజరై తమ ఆక్షేపణలు తెలుపుకునేది. లేనియెడల దావాని మీ పరోక్షముగా తీర్మానించెదరు.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో //

ఇట్లు
మోతుకూరి సుభాష్ బాబు
మురకొండ చంద్రశేఖర్
మద్దినేని గృహలక్ష్మి
అడ్వకేట్స్, అద్దంకి

మహారాజశ్రీ అద్దంకి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S.NO: 201/2021

రాయల నాగేశ్వరరావు ...వాది
Vs
నాగుబోయిన సుభారాణి .... ప్రతివాది

To
నాగు బోయిన శుభారాణి W/o నాగభూషణం,
D.NO:8-23 K 8Th word, మేదరమెట్ల గ్రామం,
కొరిశపాడు మండలం, బాపట్ల జిల్లా.

పై నంబరు దావాని వాది షెడ్యూల్ ఆస్తిని రిజిస్టర్ చేయమని కోరుచూ మీకు ఎన్నిసార్లు సమన్లు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీయుత కోర్టు వారి ఉత్తర్వుల మేరకు మీరు తేది 30-08-2024న ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5 గంటల లోపు పై కోర్టు వారి ఎదుట హాజరై తమ ఆక్షేపణలు తెలుపుకునేది. లేనియెడల దావాని మీ పరోక్షముగా తీర్మానించెదరు.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో //

ఇట్లు
మోతుకూరి సుభాష్ బాబు
మురకొండ చంద్రశేఖర్
మద్దినేని గృహలక్ష్మి
అడ్వకేట్స్, అద్దంకి

పత్రికా ప్రకటన
సిఆర్ఎల్‌పి 4299/2024 ఎ.పి. హైకోర్టు

పిటీషనర్: .... షేక్ అబ్దుల్ రహీమాన్, మార్కాపురం టౌన్, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్ వయసు: 51 సం॥, ముస్లిం కులమునకు చెందినవాడు.

వర్సెస్

రెస్పాండెంట్: .... పూరా నాగరాజు, తండ్రి: బిసన్న, మార్కాపురం టౌన్, ప్రకాశం జిల్లా.

ఎ.పి. హైకోర్టు వారు తేదీ: 29-07-2024న హైకోర్టు జడ్జీ గారి ద్వారా 2 నోటీసులు పంపినను అడ్రసు దారుడు నోటీసు కాపీని తీసుకొని ఉండలేదు. హైకోర్టు వారు పేపరు ప్రకటన ఇవ్వమని కోరియున్నారు. ఇందు మూలముగా తెలియు జేయునది ఏమనగా పత్రిక ప్రకటన ప్రకారం నోటీసు ద్వారా నీకు తెలియపరుస్తున్నాము.

ఇట్లు
షేక్ సైదులు,
ఎ.పి. హైకోర్టు న్యాయవాది
తేదీ: 09-08-2024

మహారాజశ్రీ అద్దంకి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S.NO: 200/2021

రాయల రమేష్ ...... వాది
Vs
నాగుబోయిన సుభారాణి .... ప్రతివాది

To
నాగు బోయిన శుభారాణి W/o నాగభూషణం,
D.NO:8-23 K 8Th word, మేదరమెట్ల గ్రామం,
కొరిశపాడు మండలం, బాపట్ల జిల్లా.

పై నంబరు దావాని వాది షెడ్యూల్ ఆస్తిని రిజిస్టర్ చేయమని కోరుచూ దాఖలా చేసి మీకు ఎన్నిసార్లు దావా సమన్లు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీయుత కోర్టు వారి ఉత్తర్వుల మేరకు మీరు తేది 30-08-2024 న ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5 గంటల లోపు పై కోర్టు వారి ఎదుట హాజరై తమ ఆక్షేపణలు తెలుపుకునేది. లేనియెడల దావాని మీ పరోక్షముగా తీర్మానించెదరు.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో //

ఇట్లు
మోతుకూరి సుభాష్ బాబు
మురకొండ చంద్రశేఖర్
మద్దినేని గృహలక్ష్మి
అడ్వకేట్స్, అద్దంకి

పత్రికా ప్రకటన
అద్దంకి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
E.P NO: 29/2022
O.S.NO 159/2020

రేగుల శివయ్య .....డి.హెచ్.ఆర్
V/s
రేగుల నాగేశ్వరరావు .. జె.డి.ఆర్

పై నంబరు ఈ.పి లోని డి.హెచ్.ఆర్ కు ఇందలి జె.డి.ఆర్ నుండి రావలసిన ఈ.పి బాకీ వసూలు నిమిత్తం ఈ.పి షెడ్యూల్ ఆస్తిని వేలం జరుకుటకు గాను పై కోర్టు వారు తే 22-08-2024 దిన ఉదయం గం :10.30 ని.లకు నిర్ణయించినారు. కావున ఆసక్తి కలిగిన వారు పై కోర్టు వారి ఎదుట పై తేదిన ఉదయం గం 10.30 ని.లకు హాజరై పాటలో పాల్గొనవలసిందిగా ఇందు మూలకముగా తెలియ జేయడమైనది.

షెడ్యూల్

పాత ప్రకాశం జిల్లా,ప్రస్తుతం బాపట్ల జిల్లా,అద్దంకి ఎస్.ఆర్.ఓ, కొరిశపాడు మండలం, సోమవరప్పాడు గ్రామం, సర్వే నెంబర్ 7/1లో యం -99.1/2 సెంట్ల మెట్ట భూమికి హద్దులు
తూర్పు : పిన్నక వెంకటేశ్వర్లు
దక్షణం : బోయపాటి శంకర్ వగైరా
పడమర : ఓగూరి వెంకట్రావు
ఉత్తరం : నేరెళ్ల వెంకటేశ్వర్లు
డి.హెచ్.ఆర్ విలువ : రూ 4,50,000/-
అమినా విలువ : రూ 13,45,500/-
వేలం తేది : 22-8-2024
ఫర్దర్ హియరింగ్: 29-8-2024

// కోర్టు వారి అనుమతితో //

ఇంటూరి హనుమంతరావు
బి.కాం,.బిఎల్.
డి.హెచ్.ఆర్ తరపు అడ్వకేట్, అద్దంకి.
సెల్ నెం : **9849045636**

ఎస్‌ఎంసి ఎన్నికలు ప్రశాంతం

ప్రజాశక్తి -మద్దిపాడు

మద్దిపాడు మండలంలో 40 ప్రాథమిక, మూడు ప్రాథమికోన్నత పాఠశాలలు, ఒక ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ఆరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలలో ఎస్‌ఎంసి ఎన్నికలు గురువారం ప్రశాంతంగా ముగిశాయి. ఎక్కువ పాఠశాలల్లో ఎస్‌ఎంసి కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఘడియాపూడి, లింగంగుంట హెచ్ఐడబ్ల్యు. కొలచనకోట హెచ్‌డబ్ల్యు, పెదకొత్తపల్లి హైస్కూల్‌లో ఎన్నికలు జరిగాయి. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా పోలీసులు భద్రత ఏర్పాట్లు చేయడంతో ఎన్నికలను సజావుగా నిర్వహించారు. ఎన్నికలను సజావుగా నిర్వహించినందుకు పాఠశాలల ప్రధానోపాధ్యాయులను ఎంఇఒలు ఆంజనేయులు, శ్రీనివాసరావు అభినందించారు.

కొత్తపట్నం : మండల పరిధిలోని ఈతముక్కల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తల్లి తండ్రుల నిర్వహణ కమిటీ గురువారం ఏకగ్రీవంగా ఎన్నికైంది. పాఠశాలలో చదువుతున్న 3,4,5 తరగతులు, ఆరు నుంచి పదోతరగతి వరకూ చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశాలు పాఠశాల ప్రధానోపాధ్యాయులు చల్లా చెంచుపున్నయ్య


కొత్తపట్నంలో ప్రమాణం చేస్తున్న నూతన కమిటీ

వేర్వేరుగా నిర్వహించారు. మధ్యాహ్నం 12 గంటలకు తరగతుల వారీగా.... ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు సభ్యుల కోరిన మేరకు ఏకగ్రీవంగా ప్రతిపాదనలు చేసిన ఎన్నికైన వారిని ప్రకటించారు. పాఠశాల సహాయకుడు గోలి శివయ్య పర్యవేక్షణలో ఎన్నికలు సజావుగా నిర్వహించారు. అనంతరం నూతన సభ్యులతో సమావేశం నిర్వహించారు. పాఠశాల తల్లి తండ్రుల నిర్వహణ కమిటీ అధ్యక్షుడిగా తెలగంశెట్టి శ్రీనివాసరావు, ఉపాధ్యక్షురాలిగా మన్నం కోటేశ్వరిని ఎన్నుకున్నారు.. అధ్యక్ష, ఉపాధ్యక్షులు, మరియు సభ్యులతో ప్రధానోపాధ్యాయులు ప్రతిజ్ఞ చేయించారు. కో ఆప్షన్ సభ్యులుగా పొందూరి వెంకారెడ్డి,ఉల్చి నంద కుమార్ రెడ్డి ,శ్రీకాళహస్తిరెడ్డి జయరామి రెడ్డి ఎన్నికయ్యారు. ఎంపికయ్యారు.. .పాఠశాల అభివద్ధి కి అందరూ సహకరించాలని ప్రధానోపాధ్యాయులు కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు

కోరంలేక మూడో చోట్ల ఎన్నికలు వాయిదా

చీమకుర్తి : చీమకుర్తి మండలంలో కోరం లేక మూడు పాఠశాలల్లో విద్యా కమిటీ ఎన్నికలు వాయిదా పడినట్లు ఎంఇఒలు నరసింహారావు, శివాజీ తెలిపారు. మండలంలో మొత్తం 67 ప్రభుత్వ ఉన్నత, ప్రాథమికోన్నత, ప్రాథమిక పాఠశాలలో ఎస్‌ఎంసి ఎన్నికలు జరగాల్సి ఉందన్నారు. గాడిపర్తి వారి పాలెం ఉన్నత పాఠశాల, గాడి పత్తి వారి పాలెం ప్రాథమిక పాఠశాల, రంగసాయిపురం ప్రాథమిక పాఠశాలలో కోరం ఎన్నికలు వాయిదా పడినట్లు వారు తెలిపారు. మొత్తం 64 పాఠశాలల్లో ఎన్నికల ప్రక్రియ పూర్తి అయినట్లు తెలిపారు. ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా చీమకుర్తి సీఐ సుబ్బారావు ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. సమస్యాత్మక గ్రామాలలో పోలీసులను ఏర్పాటు చేయటం వల్ల ఎలాంటి ఘటనలు చోటు చేసుకోలేదు.

పాకల తీరంలో సోనా బోట్ల హల్‌చల్

ప్రజాశక్తి-శింగరాయకొండ


పాకల వద్ద తీరంలో సంచరిస్తున్న సోనా బోట్లు

శింగరాయకొండ మండలం పాకల వద్ద సముద్ర తీరానికి సోనా బోట్లు పెద్ద సంఖ్యలో వచ్చాయి. నిబంధనలకు విరుద్ధంగా తమిళనాడు రాష్ట్రంలోని కడలూరు నుంచి సోనా బోట్లు ఇక్కడకు వచ్చాయి. ఈ బోట్ల కారణంగా స్థానిక మత్స్యకారులు జీవనోపాధి కోల్పోవాల్సి వస్తుంది. సోనా బోట్లు రావడంతో వాతావరణం అనుకూలించక స్థానిక మత్స్యకారులు వేటకు వెళ్లని పరిస్థితి ఉంది. సోనా బోట్లు ఇక్కడికి వచ్చిన మత్స్య సంపదను దోచుకుపోతున్నాయని స్థానిక మత్స్యకారుల వాపోతున్నారు. గురువారం వందకు పైగా సోనా బోట్లు పాకల సముద్ర తీరానికి వచ్చాయి. వీటిని నియంత్రించడంలో మత్స్యశాఖ అధికారులు, మెరైన్ పోలీసులు విఫలం కావడంతో స్థానిక మత్స్యకారులు ఏమి చేయాలో తెలియని పరిస్థితుల్లో తల్లడిల్లిపోతున్నారు. సోనా బోట్ల కారణంగా ఇక్కడి మత్స్యకారులకు చాపలు, రొయ్యలు పడక అల్లాడిపోతున్నారు. సోనా బోట్లు నిర్వాహకులు భారీ వలలు వేసి మత్స్య సంపదను దోచుకుపోతున్నారని స్థానికులు వాపోతున్నారు. నూతనంగా అధికారంలోకి వచ్చిన తెలుగు దేశం ప్రభుత్వమైన తమకు న్యాయం చేయాలని మత్స్యకారులు కోరుతున్నారు.

ఇసుక అక్రమ రవాణాపై జేసీ ఆగ్రహం

ప్రజాశక్తి-మద్దిపాడు


ఇసుక కుప్పను పరిశీలిస్తున్న జేసీ

ఇసుక అక్రమ రవాణాపై జేసీ గోపాల కృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు. జేసీ వెల్లంపల్లి బ్రిడ్జి పై వెళుతుండగా ప్లై ఓవర్ సమీపంలో ఇసుక తోడుతున్న జేసీబీ, ట్రాక్టర్లను ఆయన గమనించారు. అనంతరం తహశీల్దారు సుజన్‌కుమార్, ఎస్ఐ మహేష్‌కు ఫోన్ చేసి పిలిపించారు. అనంతరం ఇసుక తవ్వుతున్న ప్రాంతానికి వెళ్లారు. అప్పటికే ఇద్దరు ట్రాక్టర్ల డ్రైవర్లు అక్కడ నుంచి జారుకున్నారు. మిగిలిన రెండు ట్రాక్టర్లు, ఒక జేసీబీని సీజ్ చేయించారు. ఇసుక అక్రమంగా రవాణా చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్ఐ, తహశీల్దారుకు అదేశాలు జారీ చేశారు. అధికారులు అప్రమత్తంగా ఉండి ఇసుక అక్రమ రవాణాను అడ్డుకోవాలన్నారు. జేసీ వెంట తహశీల్దారు సుజన్ కుమార్, ఎస్ఐ మహేష్, సెబ్ అధికారులు తదితరులు ఉన్నారు.

యువకుడు ఆత్మహత్య

ప్రజాశక్తి-యర్రగొండపాలెం : అనారోగ్యంతో ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన యర్రగొండ పాలెం మండలంలోని గోళ్లవిడిపి గ్రామంలో గురువారం చోటు చేసుకుంది. అందిన వివరాల ప్రకారం..గోళ్లవిడిపి గ్రామానికి చెందిన పోలు అచ్చేశ్వరరావు (19) అనే యువకుడు గత కొంతకాలంగా కడుపు నొప్పితో బాధ పడుతున్నాడు.చికిత్స చేయించుకున్నా కడుపు నొప్పి తగ్గలేదు. దీంతో మనస్తాపానికి గురైన అచ్చేశ్వరరావు ఫ్యాన్‌కు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు.

వృద్ధురాలి మృతదేహం లభ్యం

ప్రజాశక్తి-శింగరాయకొండ : శింగరాయకొండ గ్రామ పంచాయతీ పరిధిలోని సుందర్ నగర్‌కు చెందిన మతి స్థిమితం లేని ఓ వృద్ధ మహిళ ఈనెల 5న నుంచి కనిపించలేదు. ఆమె మృతదేహం కాలువలో గురువారం లభ్యమైంది.అందిన వివరాల ప్రకారం.. సుందనగర్ చెందిన కుంభ వెంకాయమ్మ (70) అనే వద్ధ మహిళకు మతిస్థిమితం లేదు. ఈనెల 5న ఇంటి నుంచి బయటకు వచ్చింది. అనంతరం ఇంటికి రాలేదు. కుటుంబ సభ్యులు ఆమె ఆచూకీ కోసం గాలించారు. అయినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. ఈ ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు, కుటుంబ సభ్యులు వద్ధ మహిళ ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో శింగరాయకొండలోని ట్రంకురోడ్డులో ఉన్న పెట్రోల్ బంకు సమీపంలోని కాలువలో వృద్ధురాలి మృతదేహం ఉండటాన్ని స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటనా స్థలానికి వెళ్లి మృతదేహాన్ని పరిశీలించారు. మృతురాలు మతిస్థిమితం లేని వృద్ధురాలిగా గుర్తించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు.

ఇద్దరికి గాయాలు

ప్రజాశక్తి-మద్దిపాడు

బైకును వెనుక నుంచి కారు ఢీకొన్న ఘటనలో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన మండల పరిధిలోని వెంకటరాజు పాలెం వద్ద జాతీయ రహదారిపై గురువారం చోటుచేసుకుంది. అందిన వివరాల ప్రకారం... నాగులుప్పలపాడు మండలం కె.తక్కిలపాడు గ్రామానికి చెందిన వంశీ, సుబ్బారావు బైకుపై ఒంగోలు వైపు వెళ్తున్నారు. వెంకటరాజు పాలెం వద్ద కు వచ్చేసరికి వెనుక నుంచి వస్తున్న కారు బైకు ఢీకొంది. దీంతో వంశీ, సుబ్బారావు తీవ్రంగా గాయపడ్డారు. సుబ్బారావు పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. క్షతగాత్రులను 108 వాహనంలో ఒంగోలు రిమ్స్ కు తరలించారు.


సమావేశంలో మాట్లాడుతున్న హౌసింగ్ పీడీ పేరయ్య

ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలి : పీడీ

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ముగింపు స్థాయికి వచ్చిన ఇళ్ల నిర్మాణాలు త్వరగా పూర్తయ్యేలా చూడాలని క్షేత్రస్థాయి అధికారులను హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఈమని పేరయ్య ఆదేశించారు. హౌసింగ్ ఈఈలు, డిఈఈలు, , ఏఈఈలతో గురువారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇళ్ల నిర్మాణ పురోగతిపై సమీక్షించి, 100 రోజులలో పూర్తి చేయాల్సిన ఇళ్ల నిర్మాణాలపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా హౌసింగ్ పీడీ మాట్లాడుతూ రూఫ్ లెవల్ కు వచ్చిన 3498 ఇళ్ల నిర్మాణాలను లబ్దిదారులు త్వరగా పూర్తి చేసుకునేలా చూడాలని ఆదేశించారు. ఇళ్ల నిర్మాణ లబ్ధిదారులు కచ్చితంగా ఉపాధి హామీ పథకంలో 90 రోజుల పాటు పనిదినాల ప్రయోజనం పొందేలా చూడాలన్నారు. మరుగుదొడ్ల నిర్మాణ బిల్లులు కూడా త్వరగా జనరేట్ అయ్యేలా చూడాలని సూచించారు. సమావేశంలో ఈఈలు శ్రీనివాసప్రసాద్, దశరథిశర్మ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

పండ్లతోటల పెంపకంపై అవగాహన

ప్రజాశక్తి - టంగుటూరు : ఉపాధి హామీ కార్యాలయంలో టంగుటూరు, శింగరాయకొండ మండలాలకు చెందిన ఉపాధి హామీ సిబ్బందితో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీడీ పి.వెంకటస్వామి పండ్ల పెంపకంపై తీసుకోవాల్సిన అంశాలపై అవగాహన కల్పించారు. లబ్దిదారులను ఎంపిక చేసి అంచనాలు తయారు చేయాలన్నారు. మంజూరైన వెంటనే గుంతలు తీసి మెక్కలు నాటించాలని ఎపిఒ సుభాషిణిని ఆదేశించారు. అన్ని గ్రామాల్లో ఉపాధి పనులు ప్రారంభించాలని ఫీల్ట్ అసిసెంట్లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎపిఒ సుభాషిణి, ఇసి. రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఉరేసుకొని వివాహిత ఆత్మహత్య

ప్రజాశక్తి-యర్రగొండపాలెం


ఆత్మహత్య చేసుకున్న సరళ

అత్త వేధింపులు తాళ్లలేక ఓమ వివాహిత ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుంది. ఈఘటన మండల పరిధిలోని గోళ్లవిడిపి గ్రామంలో గురువారం చోటు చేసుకుంది. బాధితుల కథనం ప్రకారం..దొనకొండ మండలం మంగినపూడి గ్రామానికి చెందిన సంద్రపాటి సరళళ (24) అనే యువతిని యర్రగొండపాలెం మండలంలోని గోళ్లవిడిపి గ్రామానికి చెందిన దేవదాసు అనే వ్యక్తికి ఇచ్చి మూడేళ్ల కిందట వివాహం చేశారు.సరళకు అత్త నుంచి వేధింపులు ఎక్కువయ్యాయి. దీంతో తీవ్ర మనస్తాపం చెందిన సరళ ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుంది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



ఆర్టీసీ బస్సులు ప్రారంభిస్తున్న నరేంద్ర వర్మ

నూతన బస్సు ప్రారంభించిన నరేంద్ర వర్మ

ప్రజాశక్తి - బాపట్ల

ప్రయాణికులకు ఆర్టీసీ మెరుగైన ప్రయాణ సౌకర్యాలు అందిస్తుందని శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ అన్నారు. బాపట్ల నుండి విజయవాడకు నూతన ఆర్టీసీ బస్సు సర్వీసు గురువారం ప్రారంభించారు. అద్దె ప్రాతిపదికన ఏర్పాటు చేసిన ఈ బస్సును లాంఛనంగా ప్రారంభించారు. కార్యక్రమంలో ఇంచార్జి డిపో మేనేజర్ టి అజిత కుమారి, సూపర్నెంట్ టి నాగేశ్వరావు, టిడిపి పట్టణ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు, తెలుగుదేశం, జనసేన ఆర్టీసీ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న దళిత సంఘాల నాయకులు

ఆర్థిక వనరులు కల్పించాలి

ప్రజాశక్తి - బాపట్ల

సమాజంలో సమానత్వం రావాలంటే దళిత వర్గాలకు విద్యా, ఆర్థిక అభివృద్ధి పెంపొందాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కె శరత్ అన్నారు. దళిత సోషల్ ముక్తి మంచ్, వివక్ష వ్యతిరేక పోరాట సంఘం సంయుక్తంగా పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా శరత్ మాట్లాడుతూ బీజేపీ దళిత వర్గాన్ని ఎస్‌సి సామాజిక వర్గానికి చెందిన 56 ఉప కులాలకు కేంద్ర బడ్జెట్‌లో దళితుల అభ్యున్నతికి సరిపడా నిధులు కేటాయింపులు చేయలేదన్నారు. బీఎస్పీ జిల్లా నాయకులు కోటేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేయడం ద్వారా రిజర్వేషన్లకు ముప్పు వాటిల్లుతుందన్నారు. బీఎస్పీ నాయకులు గుదే రాజారావు మాట్లాడుతూ ఖాళీగా ఉన్న బ్యాక్‌లాగ్ పోస్టులు వెంటనే భర్తీ చేయాలన్నారు. కార్యక్రమంలో భాస్కరరావు, కెవిపిఎస్ జిల్లా నాయకులు నాగేశ్వరావు, సమతా సైనిక్ దళ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దగ్గుమల్ల శ్రీకర్ బాబు, సలగల చంటిబాబు, మాల మహానాడు రాష్ట్ర అధికార ప్రతినిధి శీలం రోజన్ బాబు పాల్గొన్నారు.



విద్యార్థికి ల్యాప్‌టాప్ బహుకరిస్తున్న మానవతా సంస్థ

విద్యార్థికి ల్యాప్‌టాప్ బహూకరణ

ప్రజాశక్తి - ఇంకొల్లు

మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ప్రెసిడెంట్ కొమ్మలపాటి శ్రీనివాసరావు, కెఎన్ఆర్ అధ్యక్షతన గుంటూరు వడ్లమూడి కాలేజీలో ఇంజనీరింగ్ చదువుతున్న పూసపాడు గ్రామానికి చెందిన విద్యార్థి నల్లూరి అభిరామ్ విద్యా భివృద్ధి కోసం ఉచితంగా ల్యాప్‌టాప్‌ను గురువారం అందించారు. ఎన్నారై మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ లంక కృష్ణ, గంటా బాబు సహాయ సహకారంతో అందించినట్లు తెలిపారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా పలుచోట్ల మొక్కల పెంపకాన్ని చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో పూసపాడుకు చెందిన కరణం రమేష్, గంటా బాబు, పిడికిటి శ్రీనివాసరావు, వై రామకృష్ణ, సోమయ్య, వీరయ్య చౌదరి పాల్గొన్నారు.

11, 12 తేదీల్లో
చీరాలలో జిఎంపిఎస్
జిల్లా ప్రథమ మహాసభ

పోస్టర్ ఆవిష్కరించిన రాష్ట్ర కార్యదర్శి పెద్దబ్బాయి

ప్రజాశక్తి - చీరాల

గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం జిల్లా ప్రథమ మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి కిలారి పెద్దబ్బాయి కోరారు. స్థానిక ప్రజా సంఘాల కార్యాలయంలో గురువారం కరపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర సహాయ కార్యదర్శి తోట తిరుపతిరావుతో కలిసి ఆయన మాట్లాడారు. ఈ సభల్లో గొర్రెలు, మేకల పెంపకం దారులు ఎదుర్కొనే సమస్యలపై చర్చించి కార్యాచరణ రూపొందించనునట్లు తెలిపారు. రాష్ట్రంలో లక్షలాది కుటుంబాలు గొర్రెల మేకల పెంపకం వృత్తిపై ఆధారపడి బతుకుతున్నారని అన్నారు. వేలాది మందికి ప్రత్యక్షంగా పరోక్షంగా ఉపాధి కల్పిస్తున్నదని అన్నారు. ప్రభుత్వానికి రూ.వందల కోట్లు వృత్తి నుండి ఆదాయం వస్తుందని అన్నారు. ఏ ప్రభుత్వం వచ్చినా వీరు సంక్షేమానికి నిధులు కేటాయింపులు తగినంతగా చేయక పోవడంతో వృత్తి దార్లు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. వర్షాల సీజన్ ప్రారంభమైనందున గ్రామాల్లో మూతి జబ్బులు, కాలు కుంటు వ్యాధులు తగులుతున్నాయని అన్నారు. వీటి నివారణ కోసం అన్ని పశువుల హాస్పిటళ్లలో తగినన్ని మందులు అందుబాటులో ఉంచి వైద్యం అందించి జీవాలను కాపాడాలని కోరారు. మేత, నీళ్లు, వైద్యం, ఇన్సూరెన్స్, రుణాల సమస్యలు ఉన్నాయని అన్నారు. వీటిని పరిష్కరించడం ద్వారానే వృత్తి మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉందని అన్నారు. ప్రభుత్వం వృత్తి రక్షణ, వృత్తిదారుల సంక్షేమ కోసం రాబోయే బడ్జెట్లో రూ.10వేల కోట్ల నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. 50ఏళ్లకే పెన్షన్ సౌకర్యం కల్పించాలని కోరారు. 90శాతం సబ్సిడీతో షెడ్లు నిర్మించి 50శాతం సబ్సిడీతో రుణాలు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో జిఎంపిఎస్ జిల్లా నాయకులు బుర్రీ ఆంజనేయులు, వడ్లమూడి వెంకటేశ్వర్లు, మల్లవరపు వెంకటేశ్వర్లు, గవిని వెంకట్రావు పాల్గొన్నారు.



కరపత్రం ఆవిష్కరిస్తున్న కార్యదర్శి కిలారి పెద్దబ్బాయి

అపోలో స్పెక్ట్రా హాస్పిటల్ ప్రారంభం

ప్రజాశక్తి - చీరాల

అపోలో హెల్త్ అండ్ లైఫ్ స్టైల్ లిమిటెడ్ (ఏహెచ్ఎల్ఎల్), అపోలో హాస్పిటల్స్ గ్రూప్ అనుబంధ సంస్థ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ 'అపోలో స్పెక్ట్రా హాస్పిటల్'ను ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ మాణిక్యమ్మ గురువారం లాంఛనంగా ప్రారంభించారు. ఐదు దశాబ్దాలకుపైగా రవి నర్సింగ్ హెూమ్ ద్వారా రోగులకు నాణ్యమైన వైద్యం అందిస్తున్నట్లు తెలిపారు. అపోలో హెల్త్ అండ్ లైఫ్‌స్టైల్ లిమిటెడ్ సీఈఓ శ్రీరామ్ అయ్యర్ మాట్లాడుతూ చీరాలకు అపోలో స్పెక్ట్రా హాస్పిటల్ రావడంతో ప్రపంచ స్థాయి ఆరోగ్య సంరక్షణ వచ్చినట్టేనన్నారు. 13 ఐసీయు పడకలు, ఐదు ఎమర్జెన్సీ పడకలు, మూడు పీడియాట్రిక్ ఐసీయూ పడకలు, 19 గదులు, రెండు సాధారణ వార్డులతో ఉందన్నారు. నాలుగు అల్ట్రా మోడరన్ ఆపరేటింగ్ థియేటర్‌లు, అవాంట్-గార్డ్ డయాగ్నస్టిక్ ల్యాబ్, ట్రాన్స్‌వాజినల్ ప్రోబ్, ప్రింటర్‌తో కూడిన అల్ట్రాసౌండ్ స్కాన్, 12-ఛానల్ ఈసీజీ మెషీన్, ఫీటల్ మానిటర్లు, డాప్లర్‌లు, గ్యాస్ట్రోస్కోపీ పరికరాలతో సహా సరికొత్త వైద్య సాంకేతికతను కలిగి ఉందన్నారు. ఎంఎల్ఏ కొండయ్య హాస్పిటల్‌లో ఆపరేషన్ థియేటర్ ప్రారంభించారు. మాజీ ఎంఎల్ఏ కరణం బలరామ కృష్ణమూర్తి మాట్లాడుతూ రవి నర్సింగ్ హెూమ్ అత్యంత పేరుగాంచిన ఆసుపత్రి అన్నారు. డాక్టర్ రవికిరణ్, డాక్టర్ నిరుపమ తల్లి, దండ్రుల వారసత్వాన్ని కొనసాగిస్తున్నారని చెప్పారు. బాపట్ల ఎంఎల్ఏ నరేంద్ర వర్మ మాట్లాడుతూ తమ ప్రాంతం ప్రజలు వైద్యం కోసం చీరాలకు వస్తుంటారని అన్నారు. డాక్టర్ దొప్పలపూడి రవికిరణ్ మాట్లాడుతూ అత్యంత నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో తమ కుటుంబానికి ఐదు దశాబ్దాల వారసత్వం ఉందన్నారు. రోగులు హైదరాబాద్, చెన్నైకి వెళ్లాల్సిన అవసరం లేదన్నారు. అపోలో డిఎంఎస్ డాక్టర్ విజయ అగర్వాల్ మాట్లాడుతు జనరల్, లాపరోస్కోపిక్ సర్జరీలు ఉన్నాయని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ జంజనం శ్రీనివాసరావు, జనసేన నాయకులు ఆమంచి స్వాములు, పలువురు ప్రముఖ వైద్యులు పాల్గొన్నారు.



హాస్పిటల్ ప్రారంభిస్తున్న మాణిక్యమ్మ, బలరామకృష్ణమూర్తి



ఐసియును ప్రారంభిస్తున్న ఎంఎల్ఏ కొండయ్య

చిరు ఉద్యోగులను తొలగించటం సరైంది కాదు

ప్రజాశక్తి - పంగులూరు



సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం నాయకులు

చిరు ఉద్యోగులను తొలగించటం సరైనది కాదని, బ్రతుకు తెరువు కోసం పనిచేసే వారి జీవితాల్లో ఆందోళనలు కలిగించవద్దని సిపిఎం కార్యదర్శి తలపనేని రామారావు, సిఐటియు కార్యదర్శి గుడిపాటి మల్లారెడ్డి కోరారు. స్థానికంగా గురువారం విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వాలు మారినప్పుడల్లా చిరు ఉద్యోగులను మార్చే సంప్రదాయానికి స్వస్తి పలకాలని కోరారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈసారి గ్రామాల్లో చిన్న చిన్న ఉద్యోగులు అందరినీ తొలగించాలని నాయకులు ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ఇది సరైన పద్ధతి కాదన్నారు. అనేక సంవత్సరాలుగా పనిచేస్తున్న విఓఏలు, మధ్యాహ్నం భోజనం కార్మికులు, పాఠశాలల్లో ఊడ్చే సిబ్బంది, పంచాయతీ కార్మికులను తొలగించేందుకు నాయకులు ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ఈపాటికే మండలంలో 22మంది విఓఎలను తొలగించేందుకు రంగం సిద్ధం చేశారని అన్నారు. వీరంతా గ్రీవెన్స్ సెల్‌లో కలెక్టర్‌ను కలిసి తమ బాధలు తెలుపుకున్నారని చెప్పారు. ఒక్కసారిగా ఇంత మందిని తొలగించడం ఏమిటని జాయింట్ కలెక్టర్ అధికారులను ప్రశ్నించారని అన్నారు. తొలగించిన వారి లిస్టు తనకు కావాలని విఓఎలను కోరినట్టు తెలిపారు. చిరు ఉద్యోగుల పట్ల సానుకూలంగా స్పందించాలని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కక్ష సాధింపు చర్యలు చేపట్టవద్దని అన్నారు. అధికారం ఎవరికి వచ్చిన ఉద్యోగులతో పనిచేయించుకోవాలే కానీ తొలగింపు సరైన నిర్ణయం కాదని చెప్పారు. ప్రభుత్వం ప్రకటించిన పథకాలను ప్రజలందరికీ అమలు చేసే విధంగా నాయకులు, కార్యకర్తలు చర్యలు తీసుకోవాలేకాని, తొలగింపు చర్యలకు పాల్పడవద్దని, పేద కుటుంబాల నుంచి ఉద్యోగులను ఆందోళనకు గురి చేయొద్దని కోరారు.



పరామర్శిస్తున్న మంత్రి గొట్టిపాటి రవికుమార్

మంత్రి గొట్టిపాటి పరామర్శ

ప్రజాశక్తి - అద్దంకి

మండలంలోని కొమ్మాలపాడు తెలుగుదేశం సీనియర్ నాయకులు చెన్నుపల్లి పెద్ద మీరాస గుండెపోటుతో గురువారం హఠాన్మరణం చెందారు. ఆయన మృత దేహానికి మంత్రి గొట్టిపాటి రవికుమార్ నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. స్థానిక గరటయ్య కాలనీకి చెందిన ఒంటెల రాఘవ కుమారుడు మణికంఠ (6) రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా వారి నివాసానికి వెళ్లి తల్లి దండ్రులను పరామర్శించారు. తిమ్మాయపాలెంకు చెందిన అడుసుమల్లి హనుమంత రావు ఇటీవల మృతి చెందగా వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. 18వ వార్డుకు చెందిన తన్నీరు వెంకటేశ్వర్లు ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. 14వ వార్డులో గుంజి శ్రీనివాసరావు ఇటీవల మృతి చెందగా వారి చిత్రపటానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. 11వ వార్డులో గుమ్మడి శివపార్వతి ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

సంతమాగులూరు : మండలంలోని కొమ్మాలపాడు తెలుగుదేశం సీనియర్ నాయకులు చెన్నుపల్లి పెద్ద మీరస (65) గుండె పోటుతో ఆకస్మిక మృతి చెందారు. దీంతో విషయం తెలుసుకున్న మంత్రి గొట్టిపాటి రవికుమార్ పెద్దమీరస మృత దేహానికి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతునికి భార్య పిల్లలు ఉన్నారు. తెలుగుదేశం ఆవిర్భావం నుండి నాయకుడిగా పని చేశారు.



పరామర్శిస్తున్న మాజీ ఎంఎల్ఏ బలరామకృష్ణమూర్తి

మృతుని కుటుంబానికి బలరాం పరామర్శ

ప్రజాశక్తి - చీరాల

దుండగుల చేతిలో హత్యకు గురైన సయ్యద్ ఆరిఫ్ (18) కుటుంబ సభ్యులను మాజీ ఎంఎల్ఏ కరణం బలరామ కృష్ణమూర్తి గురువారం పరామర్శించారు. మండలంలోని ఈపురుపాలెంలోని బాధితుని స్వగృహంకు వెళ్లి మృతుని తల్లిదండ్రులతో మాట్లాడారు. హత్యకు గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. నిందితు లను పోలీసులు త్వరగా అరెస్టు చేయాలని కోరారు. బాధిత కుటుంబానికి అన్నివేళలా తాను అండగా ఉంటానని అన్నారు. ఆయన వెంట మునిసిపల్ ఛైర్మన్ జంజనం శ్రీనివాసరావు, నాయకులు బిట్రు శ్రీనివాసరావు ఉన్నారు.

పట్టణ సిఐ బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి - రేపల్లె



సిఐ మల్లికార్జునరావు

పట్టణ సీఐగా ఏ మల్లికార్జునరావు గురువారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. రూరల్ సిఐగా విధులు నిర్వహించిన ఆయన సాధారణ బదిలీల్లో భాగంగా టౌన్ సర్కిల్‌కు వచ్చారు. ఇప్పటి వరకు పట్టణంలో సీఐగా విధులు నిర్వహించిన నజీర్ బేగ్ విఆర్‌కు వెళ్లారు.

టూ టౌన్ సీఐ సోమశేఖర్ బదిలీ

ప్రజాశక్తి - చీరాల

రెండో పట్టణ సిఐగా విధులు నిర్వహిస్తున్న సోమశేఖర్ గురువారం బదిలీ అయ్యారు. అయనను ప్రకాశం జిల్లా కొండేపి సిఐగా బదిలీ చేస్తూ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు.

దుర్భరంగా గిరిజనుల జీవనం

- అంతరించి పోతున్న చెంచు సంతతి
- కనీస సౌకర్యాలు కల్పించడంలో ప్రభుత్వం విఫలం
- ఆదరించని ఐటిడిఎ
- నేడు ప్రపంచ ఆదివాసి దినోత్సవం

తైల సంస్కారంలేని జుట్టు.. మాసిపోయి చిరుగులు పడ్డ దుస్తులు.. పచ్చడి మెతుకులు..క్షయ వ్యాధితో కృషించి పోతున్న శరీరాలు ఇవి చెంచుగిరిజనుల దుర్భర జీవన పరిస్థితులు. నేడు ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా చెంచుగిరిజనుల దుర్భర జీవనం గురించి ప్రత్యేక కథనం...

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

దట్టమైన నల్లమల అటవీ ప్రాంతంలోని ప్రకాశం, నంద్యాల, పల్నాడు జిల్లాల్లోని 130 చెంచుగూడేల్లో 27 వేల మంది చెంచు గిరిజనులు నివసిస్తున్నారు. చెంచు గిరిజనులను ఉద్ధరిస్తామంటూ ప్రభుత్వాలు చెప్పే మాటలు, చేసే ప్రకటనలు ఎందుకు ఉపయోగ పడటం లేదు. సమస్యలతో సహజీవనం చేస్తున్న గిరిజన గూడేలే అందుకు ప్రత్యక్ష నిదర్శనాలుగా మారుతున్నాయి. ఆదుకునే వారికోసం ఎదరుచూస్తూ వారి కళ్లు కాయలు కాస్తున్నాయి. రెండుపూటలా పచ్చడి మెతుకులతో కడుపు నింపుకునేందుకు పడరానిపాట్లు పడుతున్న చెంచుల జీవితాలు ఆపన్న హస్తాల కోసం పరిపరివిధాల పరితపిస్తున్నాయి.

జీవన స్థితిగతులు..

చెంచులు బయన్న, పోతురాజు, మల్లన్న దేవుళ్ళను కొలుస్తారు. అహోబిళం, మహానంది, శ్రీశైలం, పాలంకవీరన్న, చెన్నకేశవ స్వామి దేవస్థానాలను సందర్శిస్తుంటారు. అటవీ ఫలసాయంపై ఆధారపడి జీవనం



రోగిని డోలిలో వైద్యశాలకు తీసుకెళ్తున్న గిరిజనులు

సాగిస్తుంటారు. వ్యాధులు వస్తే ఆకు పసురు, మూలికావైద్యమే వారికి దిక్కు. కాన్పు అయిన తర్వాత బాలింతరాలికి ఆకులు, మిరియాలు, వెల్లుల్లిపాయలు నూరి మింగిస్తారు.

అంబులే మరణాయుధాలుగా..

చెంచుగిరిజనులు అంబులు, గొడ్డళ్ళు, బరిసెలను మారణాయుధాలుగా ఉపయోగిస్తారు. సొంతగా కొలిమి ఏర్పాటు చేసుకొని మారణాయుధాలు తయారు చేసుకుంటారు. అడవిలో దొరికే కాయలు, దుంపలు, ఎలక్కాయలు, జానకాయలు, నెకరి, కలివికాయలు, నెమ్మికాయలను తింటారు. మిగిలినవి గూడేలకు దగ్గరలోని గ్రామాలకు తెచ్చి అమ్ముకుంటారు.

అందరికీఆదర్శంగా....

నల్లమలలో భూమిని చదును చేసి వ్యవసాయయోగ్యంగా మార్చి భూమి నుంచి బువ్వ పుడుతుందని కనిపెట్టిన వ్యవసాయ శాస్త్రవేతలు వీరు. చెట్టు, పుట్టలతో స్నేహం చేసి ఏ రోగానికి ఏ మొక్క, చెట్టును ఉపయోగించాలో కనిపెట్టి



పూరిపాకలో ఉన్న గిరిజనుడు

ఈ సమాజానికి వైద్యాన్ని అందుబాటులోకి తెచ్చిన ఆయుర్వేద డాక్టర్లు. అటవీ సంపదను సేకరించి నిస్వార్ధంగా సమాజానికిఉపయోగపడేలా అందించే సేవాతత్వరులు. ఆకలయితే కడుపు నింపుకోవడం కోసం తాము నమ్ము కున్న వేట వృత్తి ద్వారా ఆహారాన్ని సేకరించి వేటకురాని వృద్ధులు, పిల్లలకు సైతం సమాన భాగాలు పంచిపెట్టి సమానత్వానికి అర్ధం చెప్పిన న్యాయకోవిదులు.

అటవీ ఉత్పత్తులు సేకరించినా..

చెంచుగిరిజనులు సేకరించిన అటవీ ఉత్పత్తులను అతి చౌకగా కొన్నవారు కోటీశ్వరులు కాగా, చెంచులు కడుబీద వారయ్యారు. శ్రీశైలం ప్రాజెక్టు నిర్మించి కరెంట్ ఉత్పత్తి చేస్తూ వారి గూడేలు మాత్రం చిమ్మ చీకట్లోనే మగ్గుతున్నాయి. అడవిలో నీరు దొరకక వాగులో, వంకలలో నీరు తాగడం వల్ల టిబి, డయేరియా, మలేరియా, ఎనీమియా, గ్యాస్ట్రో ఎంటిరైటిస్, అయోడిన్, విటమిన్ ఎ లోపాలు, మాతా శిశు మరణాలు, పౌష్టికాహారం లోపించి అర్ధాయుష్యుతో చెంచులు చనిపోతున్నారు.



కంటెల పొయ్యిపై వంట చేస్తున్న గిరిజన యువతి

ఐటిడిఎ ఉన్నా ఉపయోగం లేదు

కె.అంకన్న, విటిడిఎ ప్రెసిడెంట్, దద్దనాల



గిరిజనుల కోసం ప్రభుత్వం ఐటిడిఎను ఏర్పాటు చేసినా దాని వల్ల ఒరిగిందేమీ లేదు. కొంత మంది గిరిజన పెద్దలతో అధికారులు ఒప్పందాలు చేసుకొని ఏ పథకాలు వచ్చినా వారికే కట్టబెడుతున్నారు. అవి చెంచుగూడేలు వరకూ రావడం లేదు. దీంతో పూట గడవని స్థితిలో అటవీ సాయంపై ఆధారపడి జీవన సాగించాల్సి వస్తోంది.

ఐటిడిఎ కార్యాలయాన్ని వైపాలెంలో ఏర్పాటు చేయాలి

భూమని వెంకటేశం, విటిడిఎ ప్రెసిడెంట్, బిళ్లగొంది పెంట



యర్రగొండపాలెం, నంద్యాల, పల్నాడు జిల్లాల మధ్యలో ఉంది. ఈ నేపథ్యంలో ఐటిడిఎ కార్యాలయాన్ని సున్నిపెంట నుంచి తొలగించి యర్రగొండపాలెంలో ఏర్పాటు చేయాలి. దీంతో నంద్యాల, పల్నాడు ప్రజలకు అందుబాటులో ఉంటుంది. గిరిజనులకు కొంతమేర ఇబ్బందులు తొలగుతాయి. సున్నిపెంటలో ఉన్న కారణంగా అక్కడికి వెళ్లాలంటేనే ఒక రోజు పడుతుంది. పిఒ లేక పోతే మరో రోజు వేసి ఉండాల్సి వస్తుంది.



శ్రీధర్‌బాబుకు మొక్క అందజేస్తున్న శ్రీనివాసరావు

పొగాకు వేలం కేంద్రం సందర్శన

ప్రజాశక్తి-టంగుటూరు

టంగుటూరు పొగాకు వేలం కేంద్రాన్ని బోర్డు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ అద్దంకి శ్రీధర్‌బాబు గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన పొగాకు వేలం వేదిక, వేలం ప్రక్రియను పరిశీలించారు. తొలుత పొగాకు వేలం కేంద్రం కార్యనిర్వహణాధికారి అట్లూరి శ్రీనివాసరావు శ్రీధర్‌బాబుకు మొక్క అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా శ్రీధర్‌బాబు మాట్లాడుతూ బ్యారెన్, పొలాలు అధిక కౌలు తీసుకోవద్దని రైతులకు సూచించారు. బోర్డు నిర్ణయించిన అధీకృత ప్రాంతం, అధీకృత పరిమాణం లోబడే, రాబోవు పంట కాలంలో పొగాకు సాగు చేయాలన్నారు. ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా పొగాకు వినియోగం తగ్గినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో రైతులు ప్రత్యామ్నాయ పంటల వైపు మొగ్గు చూపాలన్నారు. అనంతరం శ్రీధర్‌బాబును సన్మానించారు. ఈ కార్యక్రమంలో వేలం మేనేజరు, ఇన్‌ఛార్జి సెక్రటరీ దివి వేణుగోపాల్, ఒంగోలు ప్రాంతీయ అధికారి ఎం. లక్ష్మణరావు, వేలం నిర్వహణాధికారి కెవి.రామాంజనేయులు సీనియర్ గ్రేడింగ్ అధికారి జి. సిద్ధరాజు, రైతు సంఘం అధ్యక్షుడు పోతుల నరశింహారావు, బోర్డు సిబ్బంది, వివిధ కంపెనీల ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

పొగాకు బేళ్ల అమ్మకం

టంగుటూరు పొగాకు వేలం కేంద్రానికి కె. ఉప్పలపాడుకు చెందిన రైతులు 967 పొగాకు బేళ్లను అమ్మకానికి తీసుకొచ్చారు. అందులో 884 బేళ్లు అమ్ముడు పోయాయి. వివిధ కారణాల చేత 83 బేళ్ల తిరస్కరించారు. కిలో అత్యధిక ధర రూ.359, అత్యల్ప ధర రూ.205, సరాసరి ధర రూ. 327-03 పైసలు పలికినట్లు వేలం కేంద్ర నిర్వహణాధికారి తెలిపారు.

కొండపి : కొండపి పొగాకు వేలం కేంద్రానికి అక్కచెరువుపాలెం, పైడిపాడు, గోగినేనివారిపాలెం గ్రామాలకు చెందిన రైతులు 1,177 పొగాకు బేళ్లను అమ్మకానికి తెచ్చారు.అందులో 1,035 బేళ్లు అమ్ముడు పోయాయి. వివిధ కారణాల చేత 142 బేళ తిరస్కరించారు. కిలో పొగాకు అత్యధిక రూ.358, అత్యల్ప ధర రూ.205, సరాసరి ధర రూ.308.65 పైసలు పలికినట్లు వేలం నిర్వహణాధికారి జి.సునీల్‌కుమార్ తెలిపారు.

గ్రామాభివృద్ధికి ప్రణాళికలు : జేడీ

ప్రజాశక్తి- టంగుటూరు

గ్రామాభివృద్ధికి ప్రణాళికలు తయారు చేయాలని పంచాయతీ కార్యదర్శులకు ఎపిఎస్ఐఆర్‌డి జాయింట్ డైరెక్టర్ రామనాథం సూచించారు. జరుగుమల్లి మండల పరిషత్ కార్యాలయంలో సర్పంచులు, కార్యదర్శులకు ఎజిఎస్ఎ శిక్షణా కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా రామనాథం మాట్లాడుతూ 15 వ ఆర్థిక సంఘం నిధులను సమర్ధవంతంగా ఎలా వినియోగించుకోవాలి అనే అంశంపై సర్పంచులకు అవగాహన కల్పించారు. రాష్ట్రంలో10,000 చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలు సమర్ధవంతంగా పనిచేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. క్లాప్ మిత్రల ద్వారా ఇంటి ఇంటి నుంచి చెత్త సేకరించి తడి చెత్త, పొడి చెత్త వేరు చేసి చెత్త నుంచి సంపద కేంద్రానికి తరలించాలన్నారు. గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక



మాట్లాడుతున్న జెడి. రామనాథం

ఎలాంటి పొరపాటు లేకుండా తయారు చేయాలని కార్యదర్శులకు సూచించారు. ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ రమేష్ మాట్లాడుతూ వర్షపు నీరు వృథా కాకుండా చూడాలన్నారు. వర్షపు నీరు సంరంచుకోవడానికి ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయాలన్నారు. భూగర్భ జలాలు పెరిగేలా చూడాలన్నారు. వర్మీ కంపోస్టు తయారు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ట్రైనింగ్ మేనేజరు అమర్‌బాబు, ఎంపిడిఒ కె. జలజాక్షి ఇఒపిఆర్‌డి అంజలీదేవి, సర్పంచులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

పంటలు పరిశీలన

ప్రజాశక్తి- కొత్తపట్నం

కొత్తపట్నంలో ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో సాగు చేసిన పంటలను ప్రకృతి వ్యవసాయం జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ సుభాషిణి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎస్. శ్రీనివాసురావు గురువారం పరిశీలించారు. తొలుత కిష్టం శ్రీను అనే రైతులు సాగు చేసిన వేరుశనగ పంట అందులో అంతర పంటలుగా సాగు బెండ , గోరుచిక్కుడు, పొద్దు తిరుగుడు, జొన్న , గోంగూర పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రకతి వ్యవసాయ పద్ధతుల గురించి రైతును అడిగి తెలుసుకున్నారు. అనంతరం రంగాయ పాలెంలో మేడా బ్రహ్మయ్య సాగు చేసిన వేరుశనగ పంటను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎఒ మోహన్ రెడ్డి, మండల విస్తరణాధికారి అజయ్ , విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ కరీముల్లా ప్రకతి వ్యవసాయ సిబ్బంది వికాస్‌రెడ్డి , నరసింహులు. కొట్టం, రెడ్డప్ప, శిరీష , ఇందిరా, వెంకటేశ్వర రెడ్డి పాల్గొన్నారు.

జీబు రెస్టారెంట్ ప్రారంభం

ప్రజాశక్తి-ఒంగోలు

ఒంగోలు-పెళ్లూరు మధ్యలో జాతీయ రహదారి పక్కన నూతనంగా ఏర్పాటుచేసిన జీబు రెస్టారెంట్ అండ్ కేఫ్‌ను ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ గురువారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ గతంలో జీబు రెస్టారెంట్ వారు నెల్లూరు బస్టాండ్‌లో ఏర్పాటుచేసి.. కస్టమర్ల ఆదరణ పొందారని గుర్తు చేశారు. ప్రస్తుతం జాతీయ రహదారి పక్కన రెస్టారెంట్ ఏర్పాటు చేయటంతో దూర ప్రాంతాలకు వెళ్లే వారికి మంచి ఆహారంతో పాటు ఆహ్లాదాన్ని అందిస్తుందని పేర్కొన్నారు. ఫ్యామిలీ కస్టమర్లకు అనుకూలంగా ఉండేలా ఇక్కడ అన్ని సౌకర్యాలూ ఏర్పాటు చేశారన్నారు. రెస్టారెంట్ నిర్వాహకులు ఆరిక సాయినాథ్, మారుతి మాట్లాడుతూ తమ జీబు రెస్టారెంట్లో నాణ్యమైన ఆహారాన్ని కస్టమర్లకు అభిరుచులకు అనుగుణంగా తయారుచేసి అందిస్తామన్నారు. ఉదయం కేఫ్, టిఫిన్లతో పాటు మధ్యాహ్నం, రాత్రి వెజ్, నాన్‌వెజ్ వంటకాలు అందుబాటులో ఉంటాయన్నారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ కె.నాగేశ్వరరావు, జనసేన జిల్లా



జీబు రెస్టారెంట్‌ను ప్రారంభిస్తున్న దామచర్ల

అధ్యక్షులు షేక్ రియాజ్, ఉపాస్ హాస్పిటల్ డైరెక్టర్లు డాక్టర్ ఉమాపతి చౌదరి, డాక్టర్ అనిల్‌కుమార్, డాక్టర్ ప్రకాష్ చవల, డాక్టర్ కె.సువర్ణరాజు, జనసేన కార్పొరేటర్ మలగా రమేష్, వెంకటరమణ హాస్పిటల్ ఛైర్మన్ డాక్టర్ కె.సీతారామయ్య, ప్రముఖ వ్యాపారవేత్త మండవ మురళీకృష్ణ, తెలుగుదేశం, జనసేన పార్టీల నాయకులు పాల్గొన్నారు.



రెస్టారెంట్‌కు విచ్చేసిన ఏఎస్పీ నాగేశ్వరరావు

పాము కాటుకు వ్యక్తి మృతి

ప్రజాశక్తి - బాపట్ల


శ్రీనివాసరావు (46)

పొలం పనికి వెళ్లి పాము కాటుకు గురై మండలంలోని కంకటపాలెం గ్రామానికి చెందిన రైతు మొలకలపల్లి శ్రీనివాసరావు (46) గురువారం ఉదయం మృతి చెందాడు. ఉదయం పొలం పనికి వెళ్లిన శ్రీనివాసరావును పాము కాటేసింది. వైద్యం నిమిత్తం బాపట్ల ఏరియా వైద్యశాలకు తరలించారు. చికిత్స పొందుతూ శ్రీనివాసరావు మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. మృతుడికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు.


తహశీల్దారుకు వినతిపత్రం అందజేస్తున్న రైతులు

రైతులకు నష్టపరిహారం పూర్తిగా ఇవ్వాలి

ప్రజాశక్తి - పంగులూరు

ముప్పవరం – బెంగళూరు గ్రీన్ ఫీల్డ్ ఎక్స్ ప్రెస్ వే రోడ్డు నిర్మాణంలో భూములు కోల్పోయిన రైతులందరికీ పూర్తి స్థాయిలో నష్టపరిహారం అందజేయాలని మండలంలోని జాగర్లమూడి వారిపాలెం గ్రామానికి చెందిన రైతులు తహశీల్దారుకు బుధవారం వినతి పత్రం అందజేశారు. ఎక్స్ ప్రెస్ వే నిర్మాణంలో భాగంగా జాగర్లమూడి వారిపాలెం గ్రామానికి చెందిన రైతుల భూములు ప్రభుత్వం తీసుకుందని కొంత మందికి నష్టపరిహారం అందించారని తెలిపారు. కొంత మందికి సర్వే నెంబర్లు తారుమారు అవటం వలన నష్టపరిహారం అందలేదని, సర్వే నెంబర్ల సమస్యను పరిష్కరించి వెంటనే నష్టపరిహారం చెల్లించాలని రైతులు కోరారు. పొలాల్లోని డొంక రోడ్ల ఆక్రమణలు గుర్తించి తొలగించాలని కోరారు. డొంక రోడ్లను అభివృద్ధి చేసి, వెడల్పు చేయాలని వినతి పత్రంలో కోరారు. ఈ సందర్భంగా తహశీల్దారు డి నాగరాజరావు మాట్లాడుతూ రైతుల సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని అన్నారు. సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సిండికేట్ బ్యాంక్ రిటైర్డ్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ ధూళిపాళ్ల వీరనారాయణ, జాగర్లమూడి శ్రీనివాసరావు, దూళిపాళ్ల నాగార్జున, దూళిపాళ్ల సుబ్బారావు, తెలగతోటి రాధాకృష్ణమూర్తి, జాగర్లమూడి మహేష్, ఆంజనేయులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న విద్యుత్ శాఖ ఈఈ కె జాన్ థామస్

విద్యుత్ అధికారుల ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి - చీరాల

మండలంలో విద్యుత్ అధికారుల ఆకస్మిక తనిఖీలు గురువారం చేశారు. విద్యుత్ విజిలెన్స్ ఏపీసీపీడీసీఎల్ జిఎం ఎం అల్ఫాన్స్, ఒంగోలు విజిలెన్స్ ఈఈ కె వెంకటేశ్వర్లు, చీరాల ఈఈ జాన్ థామస్ అధ్వర్యంలో సిబ్బంది 37 బృందాలుగా విడిపోయి 2711 సర్వీసులను తనిఖీ చేశారు. లోడ్ అదనంగా వాడుతున్న 122 సర్వీసులకు రూ.3.41లక్షలు, విద్యుత్ చౌర్యానికి పాల్పడుతున్న 15సర్వీసులకు రూ.0.65లక్షలు, అక్రమ కేటగిరిలో వాడుచున్న 12 సర్వీసులకు రూ.0.36లక్షలు అపరాధ రుసుం విధించారని ఈఈ కె జాన్ థామస్ తెలిపారు. తనిఖీల్లో విద్యుత్ విజిలెన్స్ డిఈ వి శ్రీనివాసరావు, చీరాల డిఈ టి.శ్రీనివాసరావు, వేటపాలెం డిఈ జె శ్రీనివాసులు, పర్చూరు డిఈ రమేష్, ఎఇలు పాల్గొన్నారు.

ఏకగ్రీవంగా పాఠశాల యాజమాన్య కమిటీల ఎన్నిక


పంగులూరు చందలూరులో ఎంపికైన పేరెంట్స్ కమిటీ



రేపల్లెలో ప్రశాంతంగా ఎస్ఎంసి కమిటీ ఎన్నికలు

ప్రజాశక్తి - పంగులూరు

మండలంలో పేరెంట్స్ కమిటీ ఎన్నికలు గురువారం ప్రశాంతంగా జరిగాయి. ఆరు ఉన్నత పాఠశాలలు, ఆరు యుపి పాఠశాలలు, 32 ప్రాథమిక పాఠశాలల్లో ఎన్నికలు ప్రశాంతంగా, ఏకగ్రీవంగా జరిగినట్లు ఎంఇఒలు కె నాగభూషణం, జి వీరాంజనేయులు తెలిపారు. పంగులూరు జెడ్పి ఉన్నత పాఠశాల చైర్మన్ అద్దంకి రాజేశ్వరి, వైస్ చైర్మన్ ఏజెంట్ల సురేంద్రబాబు ఎన్నికైనట్లు హెచ్ఎం కొప్పోలు రమాదేవి తెలిపారు. చందలూరు జెడ్పి ఉన్నత పాఠశాల చైర్మన్ గొట్టిపాటి హరికృష్ణ, వైస్ చైర్మన్ కామంచి శివపార్వతి ఎన్నికైనట్లు హెచ్ఎం చందలూరు గిరిజా తెలిపారు. కొండ మంజూరు జెడ్పి ఉన్నత పాఠశాల చైర్మన్ గోలి సంధ్య, వైస్ చైర్మన్ రావుల నరసింహారావు ఎన్నికైటన్లు హెచ్ఎం ఇమ్మడిశెట్టి అనిత చెప్పారు. బూధవాడ జెడ్పి ఉన్నత పాఠశాల చైర్మన్ అలవల వీరారెడ్డి, వైస్ చైర్మన్ పూర్ణ గంటి కమలమ్మ ఎంపికైనట్లు హెచ్ఎం బంగారు కొండ తెలిపారు. అలవలపాడు జెడ్పి ఉన్నత పాఠశాల చైర్మన్ షేక్ కాలేశావలి, వైస్ చైర్మన్ మురికిపూడి లలిత ఎంపికైనట్లు హెచ్ఎం స్వయంపు గోవిందరాజులు తెలిపారు. ముప్పవరం కమిటీ హైస్కూల్లో చైర్మన్ వేల్పుల మరియదాసు, వైస్ చైర్మన్ రావూరి సుభాషిని ఎంపికైనట్లు హెచ్ఎం ప్రసాద్ చెప్పారు. యుపి, ప్రాథమిక పాఠశాలల్లో కమిటీలు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎంఈఓలు తెలిపారు.

యద్దనపూడి : వింజనంపాడు, జాగార్లమూడి ఉర్దూ పాఠశాల, జాగార్లమూడి పాఠశాలల యాజమాన్య కమిటీ ఎన్నిక గురువారం నిర్వహించారు. వింజనంపాడు పాఠశాల చైర్మన్ తోబాటి లక్ష్మి కాంతం, వైస్ చైర్మన్ శివరాం ప్రసాద్, జాగార్లమూడి ఉర్దూ పాఠశాల చైర్మన్ పఠాన్ రూబీనా, వైస్ చైర్మన్ వెంకట రత్నం, ఎంపిపి పాఠశాల చైర్మన్ కుమారి, వైస్ చైర్మన్ కోటేశ్వరరావు, వింజనంపాడు పాఠశాల చైర్మన్ కె నిర్మలా దేవి, వైస్ చైర్మన్ ఎం వాణి ఏకగ్రీవంగా ఎన్నిక అయ్యారు. కార్యక్రమంలో హెచ్ఎం మార్కు, రాజు, ప్రసాద్, విద్యార్థులు పేరెంట్స్ పాల్గొన్నారు.

అద్దంకి : మండలంలోని బొమ్మనంపాడు పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికలో గోరంట్ల బాబురావు చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. హెచ్ఎం శ్రీనివాస రావు చైర్మన్‌గా నియామక పత్రాన్ని అందించారు. వైస్ చైర్మన్‌గా పొట్లూరి ఇంద్రవేణి ఎన్నికయ్యారు. నియామక పత్రం అందుకున్న చైర్మన్ బాబురావు మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు.

సంతమాగులూరు : మండలంలో పాఠశాలల విద్యా కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్, కమిటీ సభ్యుల ఎన్నికలు గురువారం ప్రశాంతంగా జరిగినట్లు ఎంఇఒ వేమవరపు కోటేశ్వరరావు తెలిపారు. ప్రైమరీ పాఠశాలలు 37, యుపి స్కూల్స్ 6, ఉన్నత పాఠశాలలు 8, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం 1 ఉన్నట్లు తెలిపారు. అన్ని పాఠశాలల్లో విద్యా కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికలు ఏకగ్రీవంగా ముగిశాయి.

వేటపాలెం : మండలంలోని పందిళ్ళపల్లి జడ్పీహెచ్ పాఠశాల యాజమాన్య కమిటి ఎన్నికలు హెచ్ఎం ఎం శేఖరరావు ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. చెరుకూరి రాంబాబు చైర్మన్, బండ్ల భారతి వైస్ చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రతి తరగతి నుండి ముగ్గురిని సభ్యులుగా ఎన్నుకున్నారు. బుద్ధి మోహనరావు, గుంటూరు శివశంకర్, కటకం వెంకట నారాయణారావు, లలితా పరమేశ్వరి, భవానీ దేవి, చైతన్య, ఎద్దు రత్నం, శవనం విజయవర్ధన్ రాజు, లక్ష్మీ నరసింహం పాల్గొన్నారు.

రేపల్లె : మండలంలో 96 ప్రభుత్వ పాఠశాలలకు గాను 95 పాఠశాలల్లో యాజమాన్య కమిటీలు ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయని ఎంఇఒ ఎ రత్నశ్రీధర్ తెలిపారు. పట్టణంలోని నేషనల్ ప్రైమరీ పాఠశాల యాజమాన్యం కోర్టుకు వెళ్లినందున కమిటీ ఎన్నిక వాయిదా పడినట్లు తెలిపారు. మిగిలిన పాఠశాలల్లో చైర్మన్, వైస్ చైర్మన్, సభ్యులను ఎన్నుకున్నట్లు తెలిపారు. అనంతరం ఎన్నికైన సభ్యులు హెచ్ఎంల సమక్షంలో సమావేశం నిర్వహించారని తెలిపారు. పేటీరు జెడ్పి ఉన్నత పాఠశాల చైర్మన్ జంపాని రేణుకయ్య, ఉపాధ్యక్షులుగా నలుకుర్తి సలోమి ఎన్నికైనట్లు హెచ్ఎం సిహెచ్ బాపూజీ తెలిపారు. నూతన కమిటీని టిడిపి నాయకులు గోలి వెంకటేశ్వరరావు, డివిఎస్ఆర్ శాస్త్రి, పి కోటేశ్వరరావు, కోదండరాం శేషగిరిరావు, నాగరాజు నరేంద్ర, ప్రతాప్, వినోద్ రాంబాబు, లూథర్, పసి వీరాంజనేయులు, శ్రీనివాసరావు అభినందించారు.

మార్టూరు రూరల్ : పేరెంట్స్ కమిటీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగినట్లు ఎంఈఓ వస్రాం నాయక్ తెలిపారు. మండలంలోని ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో నిర్వహించిన ఎన్నికల్లో చైర్మన్, వైస్ చైర్మన్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. 56 పాఠశాలల్లో ఎన్నికలు ప్రశాంతంగా జరిగినట్లు తెలిపారు. ఎంఈఓ2, సీఆర్పీలు రమేష్, రామారావు, శ్రీనివాసరావు, తిరుపతమ్మ పాల్గొన్నారు.

పర్చూరు : మండలంలోని ప్రాథమిక, యుపి, ఉన్నత పాఠశాలల మేనేజ్మెంట్ కమిటీ ఎన్నికలు గురువారం జరిగాయి. ఉప్పుటూరు జెడ్పి ఉన్నత పాఠశాల చైర్మన్ షేక్ ఖాదర్ బాష, వైస్ చైర్మన్ డి రమాదేవి, నాగులపాలెం అంబేద్కర్ సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల చైర్మన్ దాసి కిరణ్, పర్చూరు నెహ్రూ నగర్ పాఠశాల చైర్మన్ షేక్ రఫీ, వైస్ చైర్మన్ శివ నాగలక్ష్మి, పర్చూరు ఉర్దూ పాఠశాల చైర్మన్ జబీనా బాను, వైస్ చైర్మన్ షేక్ లియాఖత్, బోడవాడ ఎంపిపి పాఠశాల చైర్మన్ రాయిపూడి మదన్ మోహన్, వైస్ చైర్మన్ గద్దె దివ్య, వీరన్నపాలెం పాఠశాల చైర్మన్ కంచర్ల నెహేమియా, వైస్ చైర్మన్ బడుగు సంతోషమ్మ, బోడవాడ డిపెప్ పాఠశాల చైర్మన్ దుడ్డు సాల్మన్, వైస్ చైర్మన్ అనురాధ, పర్చూరు ఎంపీయూపీ పాఠశాల చైర్మన్ షేక్ మాబున్నిసా, వైస్ చైర్మన్ జి మనోజ్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

చెరుకుపల్లి : పాఠశాల యాజమాన్య కమిటీలను మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఏకగ్రీవంగా గురువారం ఎన్నుకున్నారు. హెచ్ఎంల నేతృత్వంలో నూతన చైర్మన్, వైస్ చైర్మన్, సభ్యులు, ఎక్స్ అఫీషియో సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించారు. మండలంలో 52 ప్రైమరీ స్కూల్స్ , 7 యుపి స్కూల్స్, 6 హైస్కూల్స్ కమిటీలను ఎన్నుకున్నారు. చెరుకుపల్లి జెడ్పి ఉన్నత పాఠశాల చైర్మన్ తలాడి శ్రీనివాసరావు, గుల్లపల్లి జెడ్పి ఉన్నత పాఠశాల చైర్మన్ షేక్ సుభాని ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికైన చైర్మన్, సభ్యులను ఎంఇఒ పులి లాజర్, టి నవీన్ కుమార్ అభినందించారు.

భట్టిప్రోలు : స్థానిక ఎంపీపీ బీఆర్ పాఠశాల చైర్మన్‌గా దీపాల బాల తేజశ్రీ, వైస్ చైర్మన్‌గా తిరుపతిరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. హెచ్ఎం షేక్ హుస్సేన్, ఉపాధ్యాయులు సుబ్బారావు ఎన్నికైన సభ్యులను అభినందించారు. పెసరలంక జెడ్పి ఉన్నత పాఠశాల చైర్మన్ వేములపల్లి రవికిరణ్ బలపరిచిన దున్న శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ వేజెండ్ల మౌనిక ఎన్నికయ్యారు. హెచ్ఎం షేక్ మహబూబ్ బాషా, నాయకులు వేములపల్లి రాఘవేంద్రరావు, వేములపల్లి రత్న గోపాల్ అభినందించారు. ఐలవరం జెడ్పి ఉన్నత పాఠశాల చైర్మన్ గా పంచుమర్తి దుర్గాదేవి, వైస్ చైర్మన్ గా ఉద్దంటి రవికుమార్‌ను హెచ్ఎం మాచర్ల మోహనరావు ప్రమాణ స్వీకారం చేయించారు. నాయకులు మాచర్ల నాగరాజు, దీపాల ప్రసాదు, అనగా ఏడుకొండలు, ఈడే శ్రీనివాసరావు, జొన్నాదుల వెంకటేశ్వరరావు అభినందించారు. ఐలవరంలోని మరో మూడు పాఠశాలలో విద్య కమిటీలను ఎన్నుకున్నారు. వీరంతా శాసన సభ్యులు నక్క ఆనందబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. వెల్లటూరు జెడ్పి ఉన్నత పాఠశాల చైర్మన్‌గా కట్టుపల్లి ఆనందబాబు, వైస్ చైర్మన్‌గా గుడిపల్లి రేవతి ఎన్నికయ్యారు.

ఇంకొల్లు : మండలంలోని 30 ప్రాథమిక, రెండు యుపి, ఉన్నత పాఠశాలల కమిటీలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎంఇఒ ఎ శ్రీనివాసరావు తెలిపారు. ఇంకొల్లు జెడ్పి హై స్కూల్ చైర్మన్ పల్లెపోగు తిమోతి, వైస్ చైర్మన్ ఎస్ శాంతి ఎంపికైనట్లు హెచ్ఎం ఎస్ శ్రీనివాసరావు తెలిపారు. ఎన్ఆర్ అండ్ వివిఎస్సార్ బాలికోన్నత పాఠశాల చైర్మన్ కరి రవిశంకర్, వైస్ చైర్మన్ కె ఎస్తేరురాణి, గంగవరం ఎస్‌వికెహెచ్ హై స్కూల్ చైర్మన్ బొలిమేర కాంతమ్మ, వైస్‌చైర్మన్ జవ్వాది శ్రీలేఖ ఎన్నికైనట్లు హెచ్ఎం సమతా తెలిపారు. పావులూరు జడ్పీహెచ్ఎస్ చైర్మన్ గుంజి శివపార్వతి, వైస్‌చైర్మన్ తాటిపర్తి కోటేశ్వరమ్మ ఎన్నికైటన్లు హెచ్ఎం ఎం సత్యనారాయణ తెలిపారు. దుద్దుకూరు జడ్పీహెచ్ఎస్ చైర్మన్ జరుగుల బాలకృష్ణ, వైస్‌చైర్మన్ పాలపర్తి పార్వతి ఎన్నికైనట్లు హెచ్ఎం నారాయణం శ్రీనివాసచారి తెలిపారు.


బిఆర్ పాఠశాల చైర్మన్ దీపాల బాల తేజశ్రీ


మార్టూరులో ప్రశాంతంగా పేరెంట్స్ కమిటీ ఎన్నికలు

పారామెడికల్ కోర్సులతో ఉజ్వల భవిష్యత్తు

ప్రజాశక్తి - రేపల్లె


విజ్ఞాన్ కళాశాల ప్రిన్సిపాల్ సాజిద్ పాషా

వైద్య రంగంలో ఆసక్తి కలిగిన యువతీ, యువకులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో పట్టణంలో విజ్ఞాన్ ఒకేషనల్ జూనియర్ కళాశాలను స్థాపించినట్లు ప్రిన్సిపాల్ సాజిద్ పాషా తెలిపారు. కళాశాలలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇంటర్ పాసైన విద్యార్థులకు పారామెడికల్ కోర్సులతో ఉజ్వల భవిష్యత్ ఉంటుందని అన్నారు. రెండేళ్ల కాలపరిమితితో వివిధ రకాల కోర్సులు కళాశాలలో అందుబాటులో ఉన్నట్లు చెప్పారు. పారామెడికల్ కోర్సుల్లో డిప్లొమా ఇన్ మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్, డిప్లొమో ఇన్ మల్టీ పర్పస్ హెల్త్ అసిస్టెంట్ ఫర్ మేల్, అనస్థీషియా టెక్నీషియన్, డయాలసిస్ టెక్నీషియన్, ఆపరేషన్ థియేటర్ టెక్నీషియన్, రేడియాలజీ తదితర మెడికల్ కోర్సులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఇంటర్మీడియెట్‌లో హెచ్ఈసి, సిఇసి, ఎంపిసి, బైపిసి ఎంఇసీ వంటి ఏ గ్రూపు చదివిన వారైనా పారామెడికల్ కోర్సుల్లో చేరవచ్చని చెప్పారు. ఆసక్తి కలిగిన విద్యార్థులు అడ్మిషన్ కొరకు 98491 51924 నంబరులో సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు షేక్ రిజ్వానా పాల్గొన్నారు.

14 వరకు శిక్షణ

ప్రజాశక్తి - సంతమాగులూరు

ఈనెల 12న సోమవారం నుండి 14న బుధవారం వరకు మూడు రోజులు పాటు మండల ప్రజాపరిషత్ సమావేశం హాలు నందు పంచాయతీ సర్పంచులకు, పంచాయతీ కార్యదర్శులకు రిఫ్రెషర్ శిక్షణ నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఒ జి కాశయ్య తెలిపారు. పారిశుద్ధ్యం, వీధిలైట్లు, వ్యర్థాలు తొలగింపు, జిపి డిపి స్కూరిటి మొదలగు వాటిపై శిక్షణ ఉంటుందన్నారు. ఎంఓటీలుగా రిసోర్స్ పర్సన్స్‌గా వ్యవహరిస్తారని తెలిపారు. కార్యక్రమానికి కోర్స్ డైరెక్టర్ ఎంపీడీఒ కాశయ్య, అసిస్టెంట్ కోర్స్ డైరెక్టర్ ఈఒపీఆర్డి ఎన్ శివరాం ప్రసాద్, డిఇఒ బి వెంకటేశ్వరరావు, కె రాజేంద్రప్రసాద్ పాల్గొంటారని అన్నారు.



టిడిపి చేనేత విభాగం రాష్ట్ర కార్యదర్శి నాగేశ్వరరావు

చంద్రబాబు వరాల పట్ల చేనేతల హర్షం

ప్రజాశక్తి - రేపల్లె

జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు చేనేత కార్మికులకు ప్రకటించిన వరాలపట్ల టిడిపి చేనేత భాగం రాష్ట్ర కార్యదర్శి జివి నాగేశ్వరరావు హర్షం వ్యక్తం చేశారు. స్థానిక టిడిపి కార్యాలయంలో ఆయన మీడియా ప్రతినిధులతో గురువారం మాట్లాడారు. చేనేత కార్మికులకు ఆరోగ్య భీమా, గృహ నిర్మాణ పథకం కింద అదనంగా రూ.50వేలు, జీఎస్టీ తొలగింపుకు చర్యలు తీసుకుంటామని చెప్పడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. నెలలో ఒక్కరోజైనా చేనేత వస్త్రాలను ధరించాలని ప్రకటించడం చేనేత పరిశ్రమకు, కార్మికులకు ప్రభుత్వం చేయూతనందిస్తున్న తీరు సంతోషం అన్నారు. సమావేశంలో టిడిపి బీసీ పద్మశాలి సాధికారిక సమితి రాష్ట్ర డైరెక్టర్ తాడిపత్రి మల్లికార్జునరావు పాల్గొన్నారు.



జైభీమ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి దోవా రమేష్ రాంజీ

'ఆ తీర్పు రాజ్యాంగ విరుద్ధం'

ప్రజాశక్తి - రేపల్లె

క్రిమిలేయర్ అమలు చేస్తూ ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లను ఉపకలాల వారీగా వర్గీకరించి రాష్ట్రాలు అమలు చేసుకోవచ్చని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు రాజ్యాంగ విరుద్ధమని జై భీమ్ రావ్ భారత్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి న్యాయవాది దోవా రమేష్ రాంజీ ఆరోపించారు. స్థానిక పార్టీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి దేశంలో రిజర్వేషన్ల వ్యవస్థను పూర్తిగా ఎత్తివేసి మనువాద పాలన అమలు చేయటానికి ఇటువంటి తీర్పులను ఉన్నత న్యాయస్థానం ద్వారా చెప్పించడం గర్హనీయమని అన్నారు. సుప్రీంకోర్టు తీర్పుపై మాజీ న్యాయమూర్తి, హైకోర్టు న్యాయవాది జైభీమ్ రావ్ భారత్ పార్టీ అధ్యక్షులు జడ శ్రావణ్ కుమార్ అప్పీలుకు వెళ్లనున్నట్లు తెలిపారు. ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లను వర్గీకరించి క్రిమిలేయర్ విధానంతో అమలు చేసుకోవచ్చని తీర్పు ఇస్తూ ఆదేశాలు ఇవ్వడం శోచనీయమన్నారు. ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లను ఆయా వర్గాలు ఎదుర్కొంటున్న అస్పృశ్యత, అంటరానితనం ఆధారంగా ఒకే గాటిన కట్టివేయబడ్డాయని, ఆర్థిక అభివృద్ధి పరంగా కావని పేర్కొన్నారు. బిఎస్‌పి అధ్యక్షురాలు కుమారి మాయావతి, లోక్ జనశక్తి పార్టీ అధినేత, కేంద్ర మంత్రి చిరాగ్ పాశ్వాన్, రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా నేత, కేంద్ర సహాయ మంత్రి రాందాస్ అత్వాలే, ఆజాద్ సమాజ్ పార్టీ అధినేత, పార్లమెంటు సభ్యులు చంద్రశేఖర్ ఆజాద్ రావణ్ సుప్రీం కోర్టు తీర్పును వ్యతిరేకిస్తూ రివిజన్ పిటిషన్లు దాఖలు చేస్తున్న విధానాన్ని ఎస్సీ, ఎస్టీ వర్గాల్లోని అన్ని కులాలు గ్రహించాలని అన్నారు. ఎస్సీలోని వెనుకబడిన కులాల సాధికారత పట్ల తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులకు చిత్తశుద్ధి ఉంటే లిక్కర్, మైనింగ్ వ్యాపారాలు, పెద్దపెద్ద కాంట్రాక్టులను ఎస్‌సిలకు అప్పజెప్పాలని కోరారు. లక్షలాది ఎకరాల ప్రభుత్వ భూమిని ఎస్‌సి, ఎస్‌టిలకు పంచి పెట్టాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు తీర్పునకు వ్యతిరేకంగా ఎస్సీ, ఎస్టీ సమాజాన్ని చైతన్యం చేసి వర్గీకరణ వాదానికి వ్యతిరేకంగా ప్రజా పోరాటాలు చేయడానికి తమ వంతు పాత్ర పోషిస్తామని అన్నారు. కార్యక్రమంలో పోతార్లంక శివ వెంకటేశ్వరరావు, కర్రా బాబురావు, పంతగాని నాగేశ్వరరావు, తెనాలి లావణ్య సుధీర్ పాల్గొన్నారు.

లంక గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి - భట్టిప్రోలు

కృష్ణా నదికి ప్రకాశం బ్యారేజీ నుండి విడుదల చేసిన వరద నీటితో మండలంలోని లంక గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రేపల్లె ఆర్డిఒ హేలా షారోన్ తెలిపారు. మండలంలోని పెద్దలంకలోని కాకులు డొంక సమీపంలో ఆమే వరద పరిస్థితిని సమీక్షించారు. వరద ప్రభావంతో ప్రజలకు ఇబ్బంది కలగకుండా ముందస్తుగా పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వెల్లటూరు జెడ్‌పి ఉన్నత పాఠశాల, భట్టిప్రోలు టిఎం రావు ఉన్నత పాఠశాలలో ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. వరద నీటిలో రైతులు పశువులను లంకలోకి మేత కొరకు తరలించరాదని, మత్స్యకారులు వేటకు వెళ్ళరాదని సూచించారు. వరద ఉధృతి పెరిగితే లంక గ్రామాల్లోని ప్రజలు పునరావస కేంద్రాలకు తరలి వెళ్లేందుకు సిద్ధంగా ఉండాలని అన్నారు. ఓలేరు, పల్లెపాలెం, పెసర్లంక, పల్లిపాలెం మత్స్యకారులు పడవలను ఒడ్డుకు తరలించుకొని లంగర్లతో భద్రపర్చుకోవాలని అన్నారు. పంచాయతీ, రెవెన్యూ అధికారులు ఎప్పటికప్పుడు వరద పరిస్థితిని సమీక్షిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండి అప్రమత్తం చేయాలని సూచించారు. ఆమె వెంట తహశీల్దారు మేక శ్రీనివాసరావు, ఎంపీడీఒ టి ఊహారాణి, సర్వేయర్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.



కృష్ణానది వరదపై సమీక్షిస్తున్న ఆర్డిఓ హేలా షారోన్

పిల్లల వివరాలు నమోదు తప్పనిసరి

ప్రజాశక్తి - సంతమాగులూరు

గర్భిణీ, బాలింతల వివరాలు రిజిస్టర్లో కరెక్టుగా నమోదు చేయాలని సిడిపిఒ డి సుధ తెలిపారు. స్థానిక ఐసిడిఎస్ కార్యాలయంలో అంగన్‌వాడి కార్యకర్తల ప్రాజెక్ట్ సమావేశం గురువారం నిర్వహించారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్‌వాడి కార్యకర్తలు రేషన్ షాపులో బియ్యం, కందిపప్పు, ఆయిల్ తీసుకునేటప్పుడు ఆర్ఒ తీసుకోవాలన్నారు. బాల సంజీవని యాపులో, పిటిలో రిసిప్ట్ చేయాలన్నారు. కోడిగుడ్లు, ఇతర పుడ్స్ తీసుకునేటప్పుడు ఇండెంట్ పేపర్‌పై తేదీ వేసి సంతకాలు పెట్టాలన్నారు. పిపి వన్, పిపి టు పుస్తకాలను షెడ్యూల్ ప్రకారం ఫాలో అవుతూ పిల్లలను యాక్టివ్ చేయిస్తూ నేర్పాలన్నారు. గ్రోత్ రిజిస్టర్‌లో కలర్ ఇవ్వాలన్నారు. గ్రోత్ యాపులో నమోదు చేసినవే రిజిస్టర్లో వ్రాయాలన్నారు. పిల్లలకు ఎత్తు, బరువు కరెక్టుగా తీసి నమోదు చేయాలన్నారు. అంగన్‌వాడి కార్యకర్తలు సెలవు పెట్టినప్పుడు లెటర్ పెట్టి తెలియజేయాలని అన్నారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్ వైజర్ సుష్మరాణి, విజయనిర్మల, సలోమి, ప్రమీల పాల్గొన్నారు.



ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సమావేశంలో మాట్లాడుతున్న సిడిపిఓ

రైతులు ఈ-క్రాప్ నమోదు చేసుకోవాలి

ప్రజాశక్తి - రేపల్లె

వ్యవసాయ అధికారుల సూచనలు, సలహాలు పాటించి రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులపై అవగాహన పెంచుకోవాలని సహాయ వ్యవసాయ సంచాలకులు ఆర్ విజయబాబు తెలిపారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో విఎఓలతో పొలంబడి, ఈ క్రాప్ నమోదు పై ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పంట సాగు చేసిన ప్రతి రైతు ఈ పంట నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ పంటలో నమోదు చేసుకున్న రైతులకు ప్రభుత్వం అందించే పంట నష్ట పరిహారం, పంటల బీమా, పంట ఋణాలు, అన్నదాత సుభాభవ పథకాలు అందించనున్నట్లు తెలిపారు. రైతు సేవా కేంద్రాల్లో విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్లు రైతులకు అందుబాటులో ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో వివిధ మండలాల వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు



సమావేశంలో మాట్లాడుతున్న ఎడిఎ విజయ్ బాబు

మేలైన యాజమాన్య పద్ధతులు పాటించాలి

ప్రజాశక్తి - కర్లపాలెం

వ్యవసాయంలో మేలైన యాజమాన్ పద్ధతులు పాటించడం ద్వారా రైతులు అధిక దిగుబడి పొందవచ్చని జిల్లా వ్యవసాయ అధికారి డాక్టర్ రామకృష్ణ అన్నారు. మండలంలోని యాజలి రైతు ఉత్పత్తిదారుల సంస్థ నందు మేలైన యాజమాన్య పద్ధతులపై గురువారం అవగాహన కల్పించారు. తక్కువ ఖర్చుతో నాణ్యమైన అధిక దిగుబడులను సాధించవచ్చని అన్నారు. రైతులు సమిష్టిగా సంఘటితమై రైతు ఉత్పత్తిదారుల సంస్థ సహకారంతో శాస్త్రవేత్తల సూచన మేరకు సాగు చేస్తే ప్రభుత్వం ఆ రైతు పంటలోని పురుగు మందు అవశేషాలను పరీక్షించి నిర్దేశిత ప్రమాణంలో అవి ఉన్నట్లయితే ఆ పంటలకు స్కోప్ ధ్రువీకరణ పత్రం అందజేసి దిగుబడులను అధిక రేటు కల్పించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. దీని కొరకు రైతులకు సలహాలు ఇవ్వడానికి, సహాయం చేయడానికి వ్యవసాయ సిబ్బంది ఎల్లప్పుడూ ముందుంటారని తెలిపారు. కార్యక్రమంలో ఎడిఎ లక్ష్మి, కర్లపాలెం, బాపట్ల, చుండూరు, పిట్లవానిపాలెం, అమర్తలూరు మండలాల ఎఒలు, ఎఇఒలు, యాజలి ఎఫ్ఈఒ, చైర్మన్ ఇక్కుర్తి లక్ష్మీనరసింహ పాల్గొన్నారు.



రైతులకు అవగాహన కల్పిస్తున్న ఎడి డాక్టర్ రామకృష్ణ

బైకుపై హెల్మెట్ ధరించడం మర్చిపోవద్దు

ప్రజాశక్తి - బాపట్ల

వేగం పెరిగిన జీవనశైలిలో ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించి ద్విచక్ర వాహనాలపై ప్రయాణం చేయాలని సొసైటీ చైర్మన్ బిఎస్ నారాయణ భట్టు అన్నారు. బాపట్ల మహిళా ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మహిళా ఇంజనీరింగ్ కళాశాల నుండి కొత్త బస్టాండ్ వరకు హెల్మెట్ ధరించండి, ప్రమాదాల్లో ప్రాణాలు కాపాడుకోండని నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. హెల్మెట్ ఆవశ్యకత వివరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ జి శ్రీనివాసరావు , వైస్ ప్రిన్సిపల్ ఐ హరిత, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు కె కృష్ణకుమారి, జి కళ్యాణి పాల్గొన్నారు.



తహశీల్దారును అభినందిస్తున్న ఎంపీపీ, జడ్పిటిసి

తహశీల్దారుకు అభినందన

ప్రజాశక్తి - భట్టిప్రోలు

తహశీల్దారు మేక శ్రీనివాసరావును ఎంపీపీ డివి లలిత కుమారి, జెడ్పిటిసి తిరువీధుల ఉదయ భాస్కరి మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి అభినందించారు. మండల అభివృద్ధికి ప్రజా ప్రతినిధులు తమ వంతు సహకారం అందిస్తామని హామిని ఇచ్చారు. ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలు పూర్తి స్థాయిలో ప్రజలకు అందే విధంగా అధికారులకు ప్రజా ప్రతినిధులు తోడ్పాటు అందించి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు మల్లేశ్వరరావు, బాలాజీ ఉన్నారు.



దేవాలయ భూముల కౌలు వేలం నిర్వహిస్తున్న అధికారులు

దేవాలయ భూముల కౌలువేలం

ప్రజాశక్తి - పర్చూరు

మండలంలోని చెరుకూరు శ్రీ త్రివిక్రమ ఆగష్టేశ్వర స్వామి దేవస్థానం ఆవరణలో దేవాలయ భూముల కౌల బహిరంగ వేలం గురువారం నిర్వహించారు. 35-65ఎకరాల భూమికి గత ఏడాది రూ.6.02లక్షలు కాగా ఈ సంవత్సరం రూ.6.61లక్షలకు రైతులు దక్కించుకున్నారు. గతేడాది కంటే ప్రస్తుతం రూ.59వేల అధిక ఆదాయం వచ్చింది. అనంతరం దేవస్థానం హుండీ లెక్కింపు చేశారు. రూ.48,392 హుండీ ఆదాయం వచ్చినట్లు ఆలయ ఇఒ ఎం నాగయ్య తెలిపారు. హుండీ లెక్కింపు, భూముల కౌలు వేలంను ఒంగోలు ఇన్స్‌పెక్టర్ సిహెచ్ వేణుగోపాలరావు పర్యవేక్షించినట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దాసరి రామకృష్ణ, నారాయణస్వామి, సాంబయ్య, శ్రీనివాసరావు, నాగేశ్వరావు, శివరామయ్య, భక్తులు, దేవస్థానం అర్చక స్వాములు, సిబ్బంది పాల్గొన్నారు.

పంటలకు సస్యరక్షణ చేపట్టాలి

ప్రజాశక్తి - ముండ్లమూరు

సాగు చేస్తున్న కంది, సజ్జ, జొన్న, మినుము, పెసర పంటలకు సస్య రక్షణ చర్యలు చేపట్టాలని ఎఒ ఎస్‌కె ఎండి ఫరూక్ అన్నారు. మండలంలోని వేములబండలో కంది, సజ్జ పంటలు, వరి నారు మడులను కృషి విజ్ఞాన కేంద్రం ఎస్ఎంఎస్ టి వెంకటేశ్వరరెడ్డితో కలిసి గురువారం పరిశీలించారు. ఖరీఫ్ పంటల సాగుపై సమావేశం నిర్వహించారు. సమావేశంలో కెవికె వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం కంకిదశలో ఉన్న సజ్జ పంటకు తేనె బంక సోకే అవకాశం ఉందని తెలిపారు. దానివలన కంకిలో నల్ల గింజ ఏర్పడుతుందని తెలిపారు. నివారణకు మాంకోటేబ్, కార్బ%శీ%డిజియో (సాఫ్) మందును ఎకరానికి 500ఎంఎల్ పిచికారి చేసుకుని నివారించవచ్చని తెలిపారు. ఆగస్టు 15లోపు నారు పోసుకునే రైతులు బిపిటి 5204 రకం పోసుకోవాలని, సెప్టెంబర్ నెలాఖరు నాటికి నారు పోసుకుని రైతులు ఎంటియు 1271, ఎంటియు 1273, ఎంటియు 1010 రకాలు నారు పోసుకోవాలని సూచించారు. ఆయా రకాలు మధ్యస్థ సన్నంగా ఉండటం వలన దోమపోటు, ఎండాకు తెగులు తట్టుకుంటాయని తెలిపారు. తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ రామకృష్ణ, ఎఇఒ ఎంఎం తిప్పస్వామి పాల్గొన్నారు.

బాలినేని నోటీసులకు భయపడేది లేదు..

ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

తెలుగుదేశం పార్టీ నాయకులు తన మీద లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని, దీనికి సంజాయిషీ ఇవ్వాలని, లేకపోతే పరువునష్టం దావా వేస్తానని మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి పలువురు టిడిపి నాయకులకు ఇటీవల నోటీసులు పంపుతున్నారని, ఆయన నోటీసులకు తెలుగుదేశం పార్టీ నాయకులు ఎవరూ భయపడే పరిస్థితి లేదని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ అన్నారు. గురువారం ఆయన ఒంగోలులో పాత్రికేయులతో మాట్లాడారు. ఒంగోలు నియోజకవర్గంలో ఓటమిపాలై హైదరాబాద్ చేరిన బాలినేని తెలుగుదేశం పార్టీ వాళ్లకు నోటీసులు పంపడం పనిగా పెట్టుకున్నారని ఎద్దేవా చేశారు. గతంలో ఆయన చేసిన వ్యవహారాల మీదనే తాము మాట్లాడం జరిగిందన్నారు. వాటన్నింటికీ ఆధారాలు ఉన్నాయని చెప్పారు. తెలుగుదేశం పార్టీ వాళ్ల మీద, తన మీద ఇష్టారీతిన వ్యాఖ్యలు చేసిన వ్యక్తి బాలినేని శ్రీనివాసరెడ్డి అని పేర్కొన్నారు. తనను వాడు, వీడు అని కూడా ఆయన మాట్లాడటం జరిగిందన్నారు. అధికారంలో ఉన్నప్పుడు ఒంగోలులో అనేక మంది మీద దాడులు చేశారని, రిమ్స్ హాస్పిటల్ అద్దాలు పగులకొట్టి విధ్వంసం చేశారని గుర్తు చేశారు. ఆయన మాట్లాడితే ఒప్పు, తాము మాట్లాడితే తప్పా.....? ఆయన ఏదైనా మాట్లాడవచ్చని ఏదైనా శాసనం ఉందా..? అని జనార్ధన్ ప్రశ్నించారు. ఆయన తన మీద చేసిన వ్యాఖ్యల మీద తాను రూ.25 కోట్లు పరువునష్టం దావా వేయాల్సి ఉంటుందని వ్యాఖ్యానించారు. ఒంగోలులో ఎవరేమి అరాచకాలు చేశారో అన్ని విషయాలను త్వరలోనే బయటకు తీస్తామని చెప్పారు. ఒంగోలులో జరిగిన ఎన్నికల కౌంటింగ్‌కు సంబంధించి 15 బూత్‌లలో రీ కౌంటింగ్‌కు బాలినేని దరఖాస్తు చేసుకొని, డబ్బులు కట్టాడని తెలిపారు. రాష్ట్రంలో 164 సీట్లలో ఎన్‌డిఏ గెలిపిస్తే, ఒంగోలులో 15 బూత్‌లలో అవకతవకలు జరిగాయా.? అని వ్యాఖ్యానించారు. అయినా బాలినేని విజ్ఞాపనను తాము స్వాగతిస్తున్నామని తెలిపారు.



మాట్లాడుతున్న గంటెనపల్లి శ్రీనివాసులు

రాష్ట్ర రహదారులకు టోల్‌ట్యాక్స్ సరికాదు..

ఏఐఆర్‌టిడబ్ల్యుఎఫ్ రాష్ట్ర జిల్లా ప్రధాన కార్యదర్శి గంటెనపల్లి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

రాష్ట్ర రహదారులకు టోల్ ట్యాక్స్ వేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించటం సరికాదని ఆలిండియా రోడ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గంటెనపల్లి శ్రీనివాసులు తెలిపారు. ఒంగోలు సిఐటియు జిల్లా కార్యాలయంలో రాష్ట్రంలో టోల్ టాక్స్ వేయాలని నిర్ణయించటాన్ని వ్యతిరేకిస్తూ గురువారం పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జి.శ్రీనివాసులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు కలెక్టర్ల సమావేశంలో రాష్ట్ర రహదారులకు టోల్ టాక్స్ నిర్ణయించాలని చెప్పటం సరైన పద్ధతి కాదన్నారు. 8500 కిలోమీటర్ల జాతీయ రహదారిలో టోల్ టాక్స్ వసూలు చేస్తున్నారని, వాహనాల రిజిస్ట్రేషన్ సందర్భంగా లైఫ్ టాక్స్, డీజిల్ చార్జీలు, పెట్రోల్ చార్జీలు, రోడ్ సెస్ వంటి పన్నులు వసూలు చేస్తున్నారన్నారు. మరలా ఇప్పుడు రాష్ట్ర రహదారులపై టోల్ టాక్స్ వేయడమంటే వేలకోట్లు రవాణారంగం, ప్రజలపై భారం పడే అవకాశం ఉందన్నారు. ఈ టోల్ టాక్స్‌లు పెంచడంతో ధరలు విపరీతంగా పెరుగుతాయని, రాష్ట్ర రహదారుల టోల్ ట్యాక్స్‌తో ఆగరని, జిల్లా రహదారులపై పన్నులు వేస్తారన్నారు. ఈ నిర్ణయం 2016లోనే జరిగిందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెబుతున్నారని, ఇప్పటికే మోటార్ వెహికల్ చట్టం, రోడ్డు సేఫ్టీ యాక్ట్ ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 21 తీసుకువచ్చిందన్నారు. ఈ జీవో ఫలితంగా ప్రతి మూడు నెలలకు ఒకసారి పనులు వసూలు చేస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించి రాష్ట్ర రహదారులపై టోల్ ట్యాక్స్ వేసే నిర్ణయాన్ని విరమించుకోవాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో ఎపి పిటిడి స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి ఎం. అయ్యపరెడ్డి, జిల్లా రీజియన్ అధ్యక్షులు బి వెంకటేశ్వరరావు, ఆలిండియా రోడ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ ఒంగోలు నగర కార్యదర్శి తంబి శ్రీనివాసులు పాల్గొన్నారు.



అర్జీలు స్వీకరిస్తున్న మంత్రి స్వామి

ప్రజాదర్బారులో వినతులు స్వీకరించిన మంత్రి

ప్రజాశక్తి-టంగుటూరు

తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో గురువారం నాడు నిర్వహించిన ప్రజాదర్బారులో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాలవీరాంజనేయ స్వామి ప్రజల నుంచి గురువారం వినతిపత్రాలు స్వీకరించారు. మంత్రి స్వామితో పాటు రాష్ట్ర రహదారులు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధనరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, మాజీ కేంద్ర మంత్రి పనబాక లక్ష్మీ పాల్గొన్నారు.

10, 11 తేదీల్లో ఎంపీ మాగుంట పర్యటన

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి ఈ నెల 10, 11 తేదీల్లో పలు కార్యక్రమాలలో పాల్గొననున్నారు. ఈ నెల 10న ఉదయం 8 గంటలకు ఒంగోలు మాగుంట కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు. 9.30 గంటలకు దర్శి పట్టణం కురిచేడు రోడ్డులో పిటిఎస్ కన్వెన్షన్ హాలులో జరిగే తెలుగు రైతు రాష్ట్ర అధ్యక్షులు మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి కుమార్తె వివాహ కార్యక్రమంలో స్థానిక నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మితో కలసి పాల్గొంటారు. 11 గంటలకు దర్శి పట్టణంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టిడిపి దర్శి ఇన్‌ఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మితో కలసి కార్యకర్తలకు అందుబాటులో ఉంటారు. సాయంత్రం 3 గంటలకు ఒంగోలు మాగుంట కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు. సాయంత్రం 5 గంటలకు ఒంగోలులో స్థానికంగా జరిగే కార్యక్రమాలకు హాజరవుతారు. సాయంత్రం 6 గంటలకు ఒంగోలు మాగుంట కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు. ఈ నెల 11న ఉదయం 8 గంటలకు ఒంగోలు మాగుంట కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు. 8.30 గంటలకు కర్నూలు రోడ్డులో గుప్తాస్ గోల్డ్‌హౌస్ షోరూం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు. 10 గంటలకు స్థానిక గుంటూరు రోడ్డులోని ఎంహెచ్‌ఆర్ ఫంక్షన్ హాలులో జరిగే ఆర్యవైశ్య సంఘ కమిటీ ప్రమాణస్వీకార కార్యక్రమానికి హాజరవుతారు.

దొనకొండలో పరిశ్రమల ఏర్పాటుపై దృష్టి

జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ

ప్రజాశక్తి-దొనకొండ

దొనకొండలో గతంలో గుర్తించిన ప్రభుత్వ భూముల్లో పరిశ్రమల ఏర్పాటుకు ప్రభుత్వం దృష్టి సారించిందని జిల్లా జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ తెలిపారు. దొనకొండలో టీడీపీ ప్రభుత్వంలో ఏర్పాటైన చిన్న తరహా పరిశ్రమల పార్కును, విమానాశ్రయ ప్రాంతాన్ని గురువారం పరిశీలించారు. చిన్న తరహా పరిశ్రమల ఏర్పాటు ఎన్ని ఎకరాల్లో చేపట్టారు? ఏపీఐఐసీకి మొత్తం ఎన్ని ఎకరాల భూములు కేటాయించారు? పరిశ్రమల ఏర్పాటుకు నీటి సౌకర్యం గూర్చి ప్రశ్నించారు. మొత్తం 47 ఎకరాల్లో చిన్నతరహా పరిశ్రమల పార్కు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 10 కిలోమీటర్ల దూరంలో సాగర్ కెనాల్, 30 కిలోమీటర్ల దూరంలో వెలిగొండ ప్రాజెక్టులు ఉన్నాయని, మరికొన్ని విషయాలను మ్యాపు ద్వారా కనిగిరి ఆర్డీవో జాన్‌ఇర్విన్ వివరించారు. అనంతరం విమానాశ్రయం వద్దకు వెళ్లి భవనం చుట్టూ భూమి హద్దు పరిశీలించారు. ప్రభుత్వం రాష్ట్రంలో విమానాశ్రయాల అభివృద్ధికి చేపట్టిన చర్యల్లో



విమానాశ్రయ ప్రాంతాన్ని పరిశీలిస్తున్న జేసీ గోపాలకృష్ణ

దొనకొండ విమానాశ్రయం సైతం ఒక ఆప్షన్ కావటంతో పరిశీలించేందుకు వచ్చినట్లు తెలిపారు. మొత్తం 136 ఎకరాల భూమి ఉందని, అదనంగా 340 ఎకరాల భూమిని ఎంపిక చేశామని ఆర్డీవో వివరించారు. కార్యక్రమంలో తహశీల్దార్ బి.రమాదేవి, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ఒంగోలు డిఎస్‌పిగా రాయపాటి శ్రీనివాసరావు

ఉత్తర్వులు జారీ చేసిన గుంటూరు రేంజ్ ఐజి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఒంగోలు డిఎస్‌పిగా రాయపాటి శ్రీనివాసరావును నియమిస్తూ గుంటూరు రేంజ్ ఐజి సర్వశ్రేష్ఠ త్రిపాఠి గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. రాయపాటి శ్రీనివాసరావు శ్రీకాకుళం దిశా పోలీస్ స్టేషన్ డిఎస్‌పిగా విధులు నిర్వహిస్తున్నారు. ఒంగోలు డిఎస్‌పిగా పనిచేస్తున్న ఎం.కిషోర్ కుమార్‌ను ఎక్కడా పోస్టింగ్ ఇవ్వలేదు. డిఎస్‌పిగా నియమితులైన రాయపాటి శ్రీనివాసరావు ప్రకాశం జిల్లాలోని పలు ప్రాంతాలలో సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేశారు. అదేవిధంగా గుంటూరు రేంజ్ విఆర్‌లో ఉన్న ఎన్.శ్రీకాంత్‌ను ఒంగోలు రూరల్ సర్కిల్ సిఐగా నియమిస్తూ గుంటూరు రేంజ్ ఐజి సర్వశ్రేష్ఠ త్రిపాఠి గురువారం ఉత్తర్వులు జారీ చేశారు.

ఒంగోలు వద్ద విమానాశ్రయం నిర్మించాలి

కేంద్ర విమానయాన మంత్రిని కోరిన ఎంపీ మాగుంట

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ప్రకాశం జిల్లా కేంద్రమైన ఒంగోలు వద్ద విమానాశ్రయం నిర్మించాలని కేంద్ర పౌర విమానాయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్‌నాయుడుని ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు కోరారు. ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ సమావేశాలలో భాగంగా గురువారం సివిల్ ఏవియేషన్ బిల్లుపై ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ 2014లో దేశంలో 74 విమానాశ్రయాలు ఉండగా, పది సంవత్సరాలలో రెట్టింపై ప్రస్తుతం 150 ఉన్నాయన్నారు. దేశంలో 75 శాతం ప్రయాణీకులు కేవలం 3 కంపెనీల విమానాల్లోనే ప్రయాణం చేసున్నారని తెలిపారు. గతంలో తక్కువ ధరలో విమాన ప్రయాణం అందుబాటులోకి వచ్చి సామాన్యులకు ఉపయోగపడిందన్నారు. తరువాత డిమాండ్ ఆధారిత రేట్ల అనుమతితో టిక్కెటు ధరలు బాగా పెరిగి సామాన్యులు విమాన ప్రయాణానికి దూరమయ్యారన్నారు. గతంలో ఉడాన్ పథకం ద్వారా దేశంలో చిన్న నగరాలకు విమాన సదుపాయం ఏర్పడి సామాన్యులకు బాగా ఉపయోగపడిందన్నారు. దేశంలో చిన్న విమానాశ్రయాలు ఎక్కువ ఏర్పాటు చేస్తే మరిన్ని కంపెనీలు వచ్చి సామాన్య ప్రజలందరికీ ఎక్కువ ఉపయోగంగా ఉంటాయని, చిన్న విమానాశ్రయాలు ఏర్పాటు చేయాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రాష్ట్రంలో 5 నూతన విమానాశ్రయాలను ఏర్పాటుచేయాలని ప్రకటించారన్నారు. 20 ఏళ్ళ క్రితం ఒంగోలుకు ఒక విమానాశ్రయం ఏర్పాటుకు పంపిన ప్రతిపాదనలపై విమానయాన అధికార బందం కూడా ఒంగోలు వచ్చి 650 ఎకరాల స్థలాన్ని పరిశీలించారన్నారు. ఈ ప్రతిపాదనలను డైరెక్టర్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ ఎయిర్ పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియాలు ఆమోదించాయన్నారు. కేంద్రం 60 శాతం, రాష్ట్రం 40 శాతం నిధులతో చిన్న విమానాశ్రయాలను నిర్మిస్తే సామాన్యులకు ఉపయోగంగా ఉంటుందన్నారు. ఒంగోలు పార్లమెంట్ పరిధిలో ఒంగోలు వద్ద విమానాశ్రయాన్ని నిర్మించాలనేది ప్రకాశం జిల్లా ప్రజల చిరకాల వాంఛ అని తెలిపారు.